




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు విశాఖపట్నం వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి విమానాశ్రయంలో స్వాగతం పలికిన గవర్నర్ అబ్దుల్ నజీర్ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ –విశాఖపట్నం, జూన్ 20 (వార్తాప్రభ) :


సంపుటి : 24 | సంచిక : 104 | ది.21-6-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం: సీఎం చంద్రబాబు

- 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం, రాష్ట్రవ్యాప్త వేడుకలకు పిలుపు
- విశాఖ ఆర్కే బీచ్‌లో ప్రధాని మోదీతో పాటు సీఎం చంద్రబాబు హాజరు
- యోగాతో శారీరక, మానసిక ఒత్తిడి దూరమవుతుందన్న చంద్రబాబు
- వాడవాడలా యోగా సాధనతో చరిత్ర సృష్టిద్దామని పిలుపు



**అమరావతి,జూన్ 20 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో రేపు (జూన్ 21) జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ మేరకు ప్రజలకు పిలుపునిచ్చారు. విశాఖపట్నం ఆర్కే బీచ్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా యోగా సాధనలో సరికొత్త రికార్డు సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు. **యోగా - మన సంస్కృతి, మన ఆరోగ్యం..** యోగా మన ప్రాచీన సంస్కృతిలో భాగమని, అది మనకు లభించిన అమూల్యమైన సంపద అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. శారీరక, మానసిక ఒత్తిళ్లను తగ్గించడంలో యోగా పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. "యోగాను నిత్యం ఆచరిద్దాం. మన జీవన విధానంలో అంతర్భాగంగా మార్చుకుందాం. విశాఖ వేదికగా జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నుంచే దీనికి నాంది పలుకుదాం" అని ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి అన్నారు. యోగా సాధన ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. "ప్రధాని నరేంద్ర మోదీ గారి సమక్షంలో విశాఖ ఆర్కే బీచ్ లో జరుగనున్న యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం. అలాగే రాష్ట్రంలో వాడవాడలా యోగా సాధనతో సరికొత్త రికార్డు సృష్టిద్దాం" అని ఆయన దృఢ సంకల్పాన్ని వ్యక్తం చేశారు. వారసత్వంగా మనకు అందిన ఈ యోగా విద్యను మనమంతా ఆచరించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు కూడా అందించాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబుతో చర్చలకు సిద్ధం..

## కానీ ఆ హక్కులు వదులుకునే ప్రసక్తి లేదు: రేవంత్ రెడ్డి

- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమన్న రేవంత్ రెడ్డి
- పీఎఫ్ఆర్ ఇచ్చే ముందు తెలంగాణను సంప్రదించక పోవడమే వివాదానికి కారణమని వెల్లడి
- ఈ నెల 23న కేబినెట్ సమావేశం అనంతరం ఏపీని చర్చలకు ఆహ్వానిస్తామన్న సీఎం
- రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని స్పష్టీకరణ



**హైదరాబాద్,జూన్ 20 (వార్తాప్రభ) :** గోదావరి – బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరితోనూ వివాదాలు కోరుకోవడం లేదని, అయితే తెలంగాణ హక్కులను మాత్రం వదులుకునే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి, పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలుత తెలంగాణను సంప్రదించకుండా నేరుగా కేంద్ర ప్రభుత్వానికి ప్రాథమిక సాధ్యసాధ్యాల నివేదిక (పీఎఫ్ఆర్) సమర్పించడమే ప్రస్తుత వివాదానికి మూలకారణమని రేవంత్ రెడ్డి అన్నారు. "పీఎఫ్ఆర్ ఇచ్చే ముందే మాతో చర్చించి ఉంటే ఈ వివాదం ఉండేది కాదు. కేంద్రానికి ఏపీ నివేదిక ఇవ్వగానే, కేంద్రం కూడా అన్ని రకాల చర్యలకు సిద్ధమవుతోంది" అని ఆయన వివరించారు. ఈ అంశంపై చర్చించేందుకు తమకు ఎలాంటి బేషజాలు లేవని, ఇద్దరు ముఖ్యమంత్రులు కూర్చుని ప్రాజెక్టుల వారీగా సమస్యలపై మాట్లాడుకుందామని ఆయన సూచించారు. "ఒక రోజు కాదు, అవసరమైతే నాలుగు రోజులైనా చర్చిద్దాం. రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయి. న్యాయ, సాంకేతిక అంశాలను పరిశీలిద్దాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నెల 23న తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుందని, ఈ భేటీలో బనకచర్ల అంశంపై సమగ్రంగా చర్చించిన తర్వాత, ఆంధ్రప్రదేశ్‌ను అధికారికంగా చర్చలకు ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. "ఒక అడుగు ముందుకేసి మేమే ఏపీని చర్చలకు పిలుస్తాం. తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దు. పైన, కింద ఉన్న రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదు" అని ఆయన అన్నారు. విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించుకునేందుకు ఇప్పటికే అధికారులు, మంత్రుల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేసిందని ఆరోపించారు. "నీళ్లు, నిధుల పేరిట బీఆర్ఎస్ నేతలు మోసపూరిత సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకున్నారు. రాయలసీమను రత్నాలసీమ చేస్తానని కేసీఆర్ అన్నారు. గోదావరి జలాలను ఏపీ ఉపయోగించుకుంటే తప్పేంటని కూడా గతంలో వ్యాఖ్యానించారు. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులను ఏపీకి రాసిచ్చింది కేసీఆర్, హరీశ్ రావులే" అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తాను కృష్ణా జలాల్లో 500 టీఎంసీలకు బ్లాంకెట్ ఎన్ఓసీ అడిగితే మాజీ మంత్రి హరీశ్ రావు తప్పుపడుతున్నారని, ఆయన వాదనలో పసలేదని అన్నారు. 2023లో కేంద్రానికి హరీశ్ రావు రాసిన లేఖలో కేవలం 405 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు అడిగారని గుర్తుచేశారు. "విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉంది. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు. దీనిపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే. గోదావరిలో 968 టీఎంసీలు వాడుకునే వెసులుబాటు తెలంగాణకు ఉంది. కానీ, కేటాయించిన నీటిని వాడుకునేందుకు అవకాశం ఇవ్వకపోవడంతోనే వివాదాలు తలెత్తుతున్నాయి" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడమే ఉత్తమమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వివాద పరిష్కారానికి ఎలాంటి కాలపరిమితి లేదని స్పష్టం చేశారు. జూలై 6, 7 తేదీల్లో మరోసారి ఢిల్లీలో పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు. అధికారం కోల్పోయిన అసహనంతోనే హరీశ్ రావు విమర్శలు చేస్తున్నారని, తెలంగాణకు అన్యాయం చేసింది కేసీఆర్, హరీశ్ రావులేనని పునరుద్ఘాటించారు. కేటీఆర్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లైజనింగ్ అధికారిగా పని చేస్తున్నారని, కేసీఆర్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని ప్రధాని మోదీ, అమిత్ షా గతంలో అన్నారని గుర్తుచేశారు. దీనిపై కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఏపీ నాయకుల పనితీరు భేష్

## - ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు



**విశాఖపట్నం,జూన్ 20 (వార్తాప్రభ) :** యోగాంధ్ర నిర్వహణపై ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ భరత్‌తో ప్రధాని మోదీ మాటా మంతీలో పాల్గొన్నారు. ప్రపంచం ఏపీ వైపు చూసేలా చేశారని మోదీ వ్యాఖ్యానించారు. యోగాంధ్ర ద్వారా సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నామని చంద్రబాబు ప్రధానితో అన్నారు. ఏపీ నాయకుల పనితీరు భేష్ అంటూ మోదీ ప్రశంసించారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి ఇవాళ సాయంత్రం విశాఖకు చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. శనివారం విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి ఐఎన్ఎస్ డేగాకు చేరుకుని, అక్కడ నుంచి నౌకాదళ అతిథిగృహానికి వెళ్లి రాత్రికి అక్కడే బసచేశారు. 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం ఆర్కే బీచ్‌లో నిర్వహించే యోగాసనాల్లో పాల్గొంటారు. కార్యక్రమాలు ముగిసిన తర్వాత ఉదయం 11.50 గంటలకు దిల్లీకి తిరుగు పయనమవుతారని సమాచారం.

# ప్రజా ఆరోగ్యానికి ఒక ఔషధం యోగా

- ప్రతి రోజు యోగా చేయడం ద్వారా పరిపూర్ణ ఆరోగ్యం
- మానసిక శారీరక ప్రశాంతత ఒక్క యోగా వలనే సాధ్యం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు,జూన్ 20 (వార్తాప్రభ) :** సంపూర్ణ మానసిక, శారీరక ఆరోగ్యం యోగా వలనే సాధ్యం అని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమా చార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు. ఈ నెల 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మంత్రి పార్థసారథి పత్రిక ప్రకటన విడుదల చేస్తూ యోగా మన పురాతన సంప్రదాయం యోగాను అందరూ ఆచరించడం వల్ల వ్యక్తిగత, ప్రజాఆరోగ్యం తో పాటు జీవితం ఆనందమయం అవుతుందన్నారు. పాశ్చాత్య దేశాలు యోగాను చక్కటి ఆరోగ్యం అందించే ప్రక్రియగా నిత్యం ఆచరించే చర్యగా స్వీకరించాయని గుర్తుచేశారు. శరీరం, శ్వాస, మనసు మూడింటినీ అను-సంధానించే శక్తి యోగాలో ఉందన్నారు. మానసిక, శారీరక ప్రశాంతత యోగ వల్ల లభిస్తుంది. మీ ప్రధమ డాక్టరు యోగానే.. ప్రతీ రోజు యోగాచేస్తే మీరే ఒక డాక్టరు.. ప్రతీ రోజు యోగా చేయడం ద్వారా సకల రోగాలు తొలిగిపోతాయి. సమాజాన్ని క్రమశిక్షణతో ముందుకు నడిపించవచ్చు.

**యువత వ్యసనాల నివారణకు యోగ ఉత్తమ మార్గం :** పిల్లలు చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలంటే నివారించడానికి యోగా మంచి మార్గమని చెప్పారు. యోగాను ప్రజలకు పరిచయం చేయడం లక్ష్యంగా నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించాము. రేపు శనివారం స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రయివేట్, ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రతి ఒక్కరూ యోగాలో పాల్గొని యోగాసనాలు ఆచరించాలి. పలు చోట్ల ప్రతిరోజూ అనుభవజ్ఞులైన శిక్షకులతో యోగా శిక్షణ అందిస్తున్నారు. ఈనెల 21న విశాఖపట్నంలో నిర్వహించనున్న భారీ యోగాంధ్ర కార్యక్రమానికి ప్రజలతో పాటు అన్ని శాఖల అధికారులు సన్నద్ధంగా ఉండాలని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా పాల్గొంటున్న సందర్భంలో కావున ప్రతి ఒక్కరూ పాల్గొని దిగ్విజయం చేయాలి. ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు అంతా సమన్వయంతో పని చేసి ఈ యోగా కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఉద్యోగుల సంక్షేమమే ప్రధానం

- ట్రాన్స్కోలో కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్, జూన్ 20 (వార్తాప్రభ) :** విద్యుత్ శాఖ సిబ్బంది సంక్షేమమే ప్రజా ప్రభుత్వ విధానం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రజాభవన్ లో ట్రాన్స్కో లోని 18 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ఇందులో ఏడుగురు రెగ్యులర్ ఉద్యోగులు కాగా, ఆర్టిజెన్స్ 11మంది ఉన్నారు. విధుల్లో ప్రాణాలు కోల్పోయిన ట్రాన్స్కో ఉద్యోగుల తో పాటు ఆర్టిజన్స్ కూడా కారుణ్య నియామకాల్లో అవకాశాలు కల్పిస్తున్నాం మనీ డిప్యూటీ సీఎం తెలిపారు. ఆర్టిజన్స్ ను కూడా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. కారుణ్య నియామక పత్రాలు పొందిన ఉద్యోగులు సంస్థ అభ్యున్నతికి తోడ్పడాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. కార్యక్రమంలో ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, డైరెక్టర్లు సూర్య ప్రకాష్, బి. నర్సింగరావు, జీ నరసింహారావు, గుప్తా, జాయింట్ సెక్రెటరీ ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు దండగ

- వాటికి పెట్టే ఖర్చుతో మరో 14 ప్రాజెక్టులు పూర్తి చేయొచ్చు: ఎమ్మెల్యే కూనంనేని



**హైదరాబాద్,జూన్ 20 (వార్తాప్రభ) :** కాళేశ్వరం ప్రాజెక్టుపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కీలక వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు తీసేసి వాటిలోని పైపులను వాడుకోవాలని సూచించారు. ఆ మూడు బ్యారేజీల మరమ్మతులకు రూ.20వేల కోట్లు ఖర్చు అవుతోందని, అంత ఖర్చు పెట్టినా వరద ఉద్ధృతి వల్ల బ్యారేజీలు కొట్టుకుపోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారని అన్నారు. ఆ మూడు ప్రాజెక్టులకు పెట్టే ఖర్చుకు బదులు ప్రాణహిత పూర్తి చేస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. 3 ప్రాజెక్టులు తీసేయడం వల్ల కేవలం రూ.10వేల కోట్ల నష్టం వస్తుంది. వీటికి మరమ్మతులు చేసే బదులు శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులో గోదావరిపై 14 చిన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం వృథా అని నేను చెప్పలేదు. కేవలం ఆ మూడు బ్యారేజీలపై మాత్రమే మా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం. తెలంగాణను సంప్రదించకుండా ఏపీ సీఎం చంద్రబాబు ప్రాజెక్టులు చెపడుతున్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఆపేయాలి. పరివాహక ప్రాంతాల వారీగా నిబంధనల మేరకు నీటి వాటాలు జరగాలి. ఇద్దరు సీఎంలు కూర్చొని బనకచర్ల ప్రాజెక్టుపై మాట్లాడుకోవాలి. నీటి ప్రాజెక్టులపై రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు. పోలవరం ప్రాజెక్టు కడుతున్న ఏపీకి కొత్త ప్రాజెక్టులు ఎందుకు? తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే కూనంనేని కోరారు.

## ఆయేషా మీరా హత్య కేసులో ముగిసిన సీబీఐ దర్యాప్తు

**విజయవాడ ,జూన్ 20 (వార్తాప్రభ) :** 18 ఏళ్ల క్రితం దారుణ హత్యకు గురైన ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసు లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు రీ ఓపెన్ చేసి దర్యాప్తు ప్రారంభించిన సీబీఐ హైకోర్టు కు తన తుది నివేదికను సీల్డ్ కవర్ లో అందజేసింది. ఈ కేసుపై తదుపరి విచారణ కోర్ట్ ఈనెల 26కు వాయిదా వేసింది. దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఈ ఘటనలో సీబీఐ అందజేసిన నివేదికపై సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. ఆయేషా మీరా హత్య జరిగిన 2007 నాటి నుంచి ఈ కేసు అనేక మలుపులు తిరిగింది. ఆయేషా మీరా హత్య కేసు.. 2007 డిసెంబర్ 27న విజయవాడ దగ్గర ఇబ్రహీంపట్నంలోని శ్రీ దుర్గ లేడీస్ హాస్టల్లో17 ఏళ్ల బీ.ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా వాష్రూమ్లో దారుణంగా అత్యాచారానికి గురై హత్య చేయబడింది. ప్రారంభంలో స్థానిక పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేసి, 2008లో పిడతల సత్యం బాబు అనే వ్యక్తిని అరెస్టు చేశారు. 2010లో విజయవాడ మహిళా కోర్టు అతన్ని అత్యాచారం, హత్య ఆరోపణలతో 10 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. కానీ, 2017లో హైదరాబాద్ హైకోర్టు సత్యం బాబును నిర్దోషిగా ప్రకటించి, పోలీసు దర్యాప్తులో లోపాలను ఎండగట్టింది. దీంతో ఆయేషా తల్లిదండ్రులు న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించారు. 2018లో హైకోర్టు ఈ కేసును రీ ఓపెన్ చేసి సీబీఐకి అప్పగించింది. అలాగే, 2014లో కేసు రికార్డులు నాశనం చేయబడ్డాయని తెలిసి, దానిపై మరో కేసు నమోదు చేయాలని ఆదేశించింది. సీబీఐ 2019లో ఆయేషా మృతదేహాన్ని తవ్వి రీ–పోస్టుమార్టం చేసింది. ఫోరెన్సిక్ నిపుణులు తలపై గాయాలను నిర్ధారించి, 2020లో ఒక నివేదికను సీల్డ్ కవర్లో హైకోర్టుకు ఇచ్చారు. 2023లో సీబీఐ ఆయేషా కుటుంబ స్నేహితుడు పుసపటి కృష్ణ ప్రసాద్, నాటి నందిగామ డీఎస్పీ ఎం. శ్రీనివాసులతో సహా పలువురు సాక్షులను విచారించింది. ఈ కేసులో రాజకీయ ఒత్తిళ్లు, ఆధారాలు నాశనం కావడం, దర్యాప్తులో జాప్యం వంటి సమస్యల వంటి పరిణామాల అనంతరం సీబీఐ తన తుది నివేదికను నేడు సీల్డ్ కవర్లో హైకోర్టుకు సమర్పించగా.. కోర్టు ఈ కేసు విచారణను జూన్ 26కు వాయిదా వేసింది. ఈ కేసు గత 18 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎంతో చర్చనీయాంశంగా మారింది. ఆయేషా తల్లి షమ్షాద్ బేగం, తండ్రి ఇక్బాల్ బాషా ఈ కేసులో న్యాయం కోసం 18 ఏళ్లుగా నిరంతరం పోరాడుతున్నారు.

## 7 ఎకరాల వరకు రైతుభరోసా నిధులు జమ : మంత్రి తుమ్మల

- మరో 905.89 కోట్లు విడుదల : మంత్రి తుమ్మల



**హైదరాబాద్,జూన్ 20 (వార్తాప్రభ) :** 9 రోజుల్లో వానాకాలం రైతుభరోసా సహాయానికి పూర్తి నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరుసగా 5 వ రోజు 7 ఎకరాల వరకు రైతుభరోసా నిధులను విడుదల చేసినట్టు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ రోజు మరో 905.89 కోట్లు రైతుభ రోసా కోసం విడుదల చేసామని, దీని ద్వారా 2.64 లక్షల మంది రైతులు లబ్ధి పొందారని మంత్రి పేర్కొన్నారు. కేవలం 5 రోజుల లోనే 7310.59 కోట్లు విడు దల చేసామని, ఇప్పటివరకు 65.12 లక్షల మంది రైతులు రైతు భరోసా సహాయాన్ని అందుకున్నారని అన్నారు. ఎకరా లతో సంబంధం లేకుండా మిగిలిన రైతుల కు కూడా రైతుభరోసా సహాయని అందచేస్తామని ఈ సందర్భముగా మంత్రి తెలిపారు.


## పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, గుణదల, విజయనగర్‌కాలనీ, డోరు నెం.52-5-22 కాపురస్తురాలు వల్లెపు వెంకటేశ్వరరావు గారి భార్య వల్లెపు ఆదిలక్ష్మి అను నేను ది.05-05-2025వ తేదీన ఇంటి వద్ద నుండి గుణదల సెంటర్‌లో జిరాక్స్ తీయించుకునేందుకు వెహికల్‌పై వెళ్లుచుండగా మార్గమధ్యంలో కవర్‌లో ఉంచిన హైదరాబాద్‌లో జారీచేసిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.ఎల్6509336 మరియు కొన్ని కాగితములు పోయినవి. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 7893102523

# తెలుగింటి ఆడపడుచులు అటు సంబరాలు ఇటు ఎదురుచూపులు

## తల్లికి వందనం పథకం



**విస్సన్నపేట,జూన్ 20 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కూటమి ప్రభుత్వ సువర్ణ పరిపాలనలో బడికి పిల్లలను పంపించే తెలుగింటి ఆడపడుచుల ఇంట తల్లికి వందనం కార్యక్రమానికి సంబంధించి ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది సంబంధిత సొమ్ము జమ కావడంతో సంబరాలు జరుపుకుంటున్నారు. మండలంలోని 15 సచివాలయాల పరిధిలో 12 గ్రామ గ్రామ పంచాయతీలకు సంబంధించి కాబట్టి 5930 మంది విద్యార్థిని విద్యార్థుల మాతృమూర్తుల ఖాతాలకు సొమ్ము జమ కావడం జరిగింది. 806 విద్యార్థిని విద్యార్థుల తల్లుల ఖాతాలకు ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలలో 3 యూనిట్లకు మించి అధిక విద్యుత్ వినియోగం, సొంత ఫోర్ వేలర్స్ వాహనం కలిగి ఉండటం, నిబంధనలకు మించి భూమి తదితర అంశాలతో పాటు మరికొందరు విద్యార్థులకు సంబంధించి వారి తల్లిదండ్రులు బతుకు తెరువు కొరకు పక్క జిల్లాలకు వలస వెళ్లడం తదితర కారణాలతో నిలుపుదల చేయటం జరిగినట్టు తెలుస్తోంది. 67 36 మంది విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగింది.

# ఆరోగ్యకర జీవనం.. 'యోగ'తో సౌభాగ్యం!

● ప్రజావగాహనకే అంతర్జాతీయ యోగా దినోత్సవం.. ● 'వ్యాయామవిద్య'కూ ఇదే ఊపు రావాలి!

(నిమ్మరాజు చలపతిరావు)

**గుంటూరు, జూన్ 20 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా లక్ష ప్రదేశాల్లో ప్రజలు సామూహికంగా యోగాసనాలు వేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. యోగా పట్ల అత్యంత ఆసక్తి కలిగిన ప్రధాని నరేంద్ర మోడీకి నాలుగేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత చంద్రబాబు తిరిగి చేరువకావటం కూడా దీనికి కారణం కావచ్చు. 'సంపూర్ణ ఆరోగ్యానికి ఖర్చులేని మందు.. మానసిక వికాస సిద్ధి.. శరీరం - మనసు మధ్య సమతుల్య సాధనకు సహాయపడేది యోగా ఒక్కటే' అనే నినాదం మార్మోగుతోంది. 21న కనీసం 2 కోట్ల మంది యోగాసనాల్లో పాల్గొనేలా చూడాలని భావిస్తే, ఇప్పటికే ఆ అంచనాలు దాటాయి. తొలుత 3000 మందికి మాస్టర్ ట్రైనర్ శిక్షణ ఇచ్చి, వారిద్వారా ఒక లక్షా 25 వేల మంది శిక్షకులను తయారుచేశారు. ఇక విశాఖపట్నంలో యోగా ప్రధాన వేదికపై ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొననున్నారు. యోగాసనాల ప్రదర్శనను తిలకించేవారిని సైతం భారీ సంఖ్యలో సమీకరిస్తున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఈ కార్యక్రమ కన్వీనర్ గా నిరంతర పర్యవేక్షణలో వున్నారు. రాష్ట్ర మంత్రులు వై.సత్యకుమార్, కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర, ఆప్రాంత మంత్రులు కూడా విశాఖలో బసచేసి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. నేడు యోగా పట్ల ప్రజల్లో ఆసక్తి పెంచడానికి ఎన్నెన్నో కష్టాలు పడాల్సి వస్తోందంటే..



పాఠశాల, ఆపై కళాశాలల్లో వ్యాయామ విద్య అమలుపై పాలకులు వహించిన నేరపూరిత నిర్లక్ష్యమే అందుకు కారణం. విద్యాలయాల్లో గతంలో ప్రతిరోజూ ఒక పీరియడ్ 'డ్రిల్ క్లాసు' కోసం కేటాయించేవారు. తొలుత పరుగుతో పాటు ఆపై అనేక క్రీడల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి పిఈటి, ఎంపిఇడి, బిపిఇడి టీచర్లు, అధ్యాపకులు వుండేవారు. ఆపై వేలాది మంది శిక్షకులు విద్యార్థులకు క్రీడాంశాల్లో శిక్షణ ఇచ్చేవారు. విద్యాలయాల్లో రానురాను వీరి నియామకాలు నిలిచిపోవడంతో, ఏకంగా పలు క్రీడాంశాలే మటుమాయమయ్యాయి. గతంలో ప్రతి ఏటా జోన్, సెంట్రల్ జోన్, జిల్లా, రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడాపోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనేవారు. ఇవి వారిలో పోటీతత్వాన్ని పెంపొందించేవి. ప్రస్తుతం జిల్లా స్థాయిలో మొక్కుబడిగా క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారు. వీటిలోనూ అనేక విద్యాలయాలకు కనీసం ప్రాతినిధ్యం కూడా లభించడం లేదు. నేడు అనేక పాఠశాలలు, కళాశాలల్లో క్రీడాపరికరాలు సైతం మచ్చుకైనా కనిపించడం లేదు. ఇక విద్యాలయాల్లో వ్యాయామ విద్యకు చోటెక్కడున్నట్టు? అలాగే, ప్రభుత్వ గుర్తింపు పొందిన వేలాది పాఠశాలలు జానెడు ఖాళీ స్థలానికి కూడా నోచుకోని అపార్ట్మెంట్లలో నడుస్తున్నాయి. కచ్చితంగా ఆటస్థలం వుండాలనే విద్యాశాఖ నిబంధనలున్నా, ఫలితం మాత్రం శూన్యం! యోగా, వ్యాయామ విద్యల మధ్య పెద్దగా తేడాలేమీ లేవు. రెండిటిలోనూ శారీరక భంగిమలు 70 శాతం సమానం. వ్యాయామంలో తొలుత రన్నింగ్ వుంటే, యోగాలో మెడిటేషన్ వుంటుంది. రన్నింగ్ తర్వాత యోగా చేస్తే సత్ఫలితాలు వుంటాయని నిపుణులు కూడా చెబుతున్నారు. అయితే, ఆధునిక కాలానుగుణంగా వ్యాయామ విద్యలో అవసరమైన మార్పు-చేర్పులు చేసి, ఉన్నత పాఠశాలల్లోని ప్రతి విద్యార్థి విధిగా నిత్యం 'స్పోర్ట్స్ పీరియడ్'లో పాల్గొనేలా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోగలిగితే.. యోగా ఈ రాష్ట్రంలో ఉన్నత స్థాయికి చేరుకుంటుందని చెప్పడంలో సందేహించాల్సింది లేదు. వ్యాయామ విద్యపై ఇప్పటికే పాలకులు శ్రద్ధ వహించి వుంటే.. యోగాపై అవగాహన కోసం నేడు ఒక్కసారిగా కోట్లాది రూపాయల ప్రజాధనం వ్యయం చేయటం, ఆపై హైరానా పడాల్సిన అగత్యం దాపురించేది కాదని పలువురు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# కూటమి ప్రభుత్వంలో శాంతి భద్రతలు ఎక్కడ కనిపించడం లేదు



**తిరువూరు,జూన్ 20 (వార్తాప్రభ) :** తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయటంలో విఫలమయ్యాడు మహిళలకు ఉచిత బస్సు ప్రకటించాడు అది ఎక్కడ కనపడటం లేదు రైతులకు వ్యవసాయానికి 20 వేల రూపాయలు సాయం ఇస్తానన్నాడు అదిరైతులకు అందని ద్రాక్షగా మారింది తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమంది పిల్లలకు నీకు పదిహేను వేలు నీకు 15000 అని చెప్పి 13000 వేలరూపాయలు తల్లికి వందనం ఇచ్చి 2000 రూపాయలు స్కూల్ మెయింటినెన్స్ అని చెప్పి తూట్లు పొడిచారు తల్లికి వందనం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అమ్మబడుతున్న 14000 వేల రూపాయలు ఇస్తే వెయ్యి రూపాయలు జగన్ జేబులోకి వెళ్లాయని గగ్గోలు పెట్టిన లోకేష్ ఇప్పుడు మీ ప్రభుత్వం చేసిన పని ఏమిటి ప్రజలను మోసం చేయటం కాదా తల్లికి వందనం కింద ప్రతి పిల్లవాడికి 15000 వేలు ఇచ్చేలాగా చర్యలు తీసుకోవాలి లోకేష్ ముఖ్యంగా రాష్ట్రంలో ప్రజలకు శాంతిభద్రతలు కరువయ్యాయి సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గంలో కుప్పంలో 80 వేల రూపాయలు అప్పు తీసుకున్న మహిళను చెట్టుకి కట్టేసి కొట్టి హింసించారు అంతేకాదు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో దళితులను బహిష్కరించారు సాక్షాత్తు మంత్రివర్యులు నాదెళ్ల మనోహర్ నియోజకవర్గం తెనాలిలో పోలీసులు చట్టాన్ని చేతిలో తీసుకొని నడిరోడ్డుపై నిందితులను కొట్టి హింసించారు ఈ దేశంలో ప్రజాస్వామ్యం అసలు బ్రతికిందా లేదా అని అనుమానాలు ప్రజల్లో కలుగుతుంది ప్రజలు తప్పు చేస్తే పోలీసులు కేసు కట్టి జైలుకు పంపించాలి అలాకాకుండా కూటమి ప్రభుత్వంఅరాచకాలను ప్రోత్సహిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని కూటమి ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు

# కూటమి ఏడాది పాలనలో కాకినాడ నగర అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి ఏం చేసారో చెప్పాలి - సిపిఎం నగర కమిటీ డిమాండ్




**కాకినాడ, జూన్ 20 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా జనసేన, టిడిపి నాయకులు విడివిడిగా సంబరాలు చేసుకున్న నేపథ్యంలో ఏడాది పాలనలో కాకినాడ నగర అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కూటమి పెద్దలు ఏమి చేసారో ప్రజలకు చెప్పాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం ఉదయం సుందరయ్య భవన్ లో సిపిఎం నగర నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కమిటీ సభ్యులు కె. సత్తిరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు పూర్తిగా అమలు చేయడం లేదన్నారు. తల్లికి వందనం లో నిబంధనల వల్ల చాలా మంది అనర్హులు గా మిగిలి పోయారన్నారు. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను పగల గొట్టాలని లోకేష్ గతంలో పిలుపు ఇచ్చారని, నేడు గుట్టుచప్పుడు కాకుండా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని విమర్శించారు. విశాఖ ఉక్కు రక్షణ విషయంలో కూడా మాట మార్చారని తెలిపారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు, స్కీం వర్కర్స్ కి జీతాలు పెంచలేదని, మరొక ప్రక్క ప్రభుత్వ పథకాలు కూడా అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలని కూటమి నాయకులను సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ ఏడాది కాలంలో కాకినాడ నగర అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కూటమి పెద్దలు ఏమి చేసారో ప్రజలకు చెప్పాలన్నారు. నగరం లో యువత ఉపాధి కొరకు పట్టా, పొట్ట చేతపట్టుకుని ఇతర ప్రాంతాలకు తరలి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గౌరవ ఉపముఖ్యమంత్రి వైఖరి వల్ల కాకినాడ పోర్టు లో ఎగుమతి, దిగుమతులు తగ్గిపోయి అనేక మంది ఉపాధి కోల్పోతున్నారని గమనించాలన్నారు. గత రెండున్నర సంవత్సరాలు గా కాకినాడ నగర పాలక సంస్థ కు పాలకవర్గం లేదన్నారు. నగరంలో ఎన్నికలు నిర్వహించి ప్రజాపాలన సాగించడానికి కూటమి పెద్దలు ఏం చేసారని ప్రశ్నించారు. నగరంలో త్రాగునీరు సమస్య పరిష్కారానికి జగన్నాధపురం లో వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణానికి ఏమైనా నిధులు రాబట్టారా, చాలా కాలంగా సాగుతున్న నగర పాలక సంస్థ కార్యాలయ నిర్మాణానికి నిధులు సాధించారా చెప్పాలన్నారు. నగరంలో పారిశుధ్య కార్మికులు రిటైర్డ్ అవుతున్నారని, పెరిగిన పనిభారానికి అనుగుణంగా సిబ్బందిని పెంచడానికి, ముంపు సమస్య, డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. కొమర గిరి ఇళ్ళ నిర్మాణం పూర్తి కాలేదు, అక్కడి స్థలాలు ఏమి చేస్తారు, నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన టిడ్కో గృహాలు పూర్తి చేయడానికి చేస్తున్న కృషి ఏమిటో చెప్పాలన్నారు. నగరంలో 36 బ్రాందిషాపులు టైమింగ్స్ లేకుండా నడుస్తున్నాయని, ప్రజలు అభ్యంతరం తెలిపిన చోట బ్రాందీషాపులు తొలగించాలని సిపిఎం కోరినా ప్రభుత్వ పెద్దల స్పందన లేదన్నారు. దుమ్ములుపేట, ఏటిమొగ లలో మున్సిపల్ హైస్కూల్స్, మరొక రెండు ప్రభుత్వ జూనియర్ కళాశా లలు నగరంలో ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి లో వైద్య సేవల మెరుగుదలకు ఆసుపత్రి పడకల స్థాయిని కనీసం 2500 కైనా పెంచాలన్నారు. జగన్నాధపురం ఉప్పుటేరు పై 3 వ వంతెన నిర్మాణం, నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయాల్సి ఉందన్నారు. జిజిహెచ్ సమీపంలో మరొక అన్న క్యాంటీన్ అవసరమ న్నారు. గౌరవ సిటీ ఎమ్మెల్యే వారు ముఖ్యమంత్రి కి నగర సమస్యలపై వినతిపత్రం సమర్పించడం అభినందనీయమని, అయితే ఏడాది కాలం లో నగరానికి ప్రభుత్వం నుంచి వచ్చిన నిధుల వివరాలు నగర ప్రజలకు తెలియాలన్నారు. నగరంలో ఉన్న లోక్ సభ సభ్యుడు, రాజ్య సభ సభ్యుడు నగర అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి ఏడాది కాలం లో ఏమి చేసారో చెబితే బావుంటుందన్నారు. నగరంలో సమస్యలు పరిష్కారం అవుతూ, అభివృద్ధి పథంలో పయనిస్తే ప్రజలే సంబరాలు చేస్తారని పేర్కొన్నారు. ఇప్పటికైనా కూటమి పెద్దలు నగర అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సిపిఎం కోరుతుందన్నారు. పలివెల వీరబాబు, కె. సత్తిరాజు లతో పాటు మలక వెంకట రమణ, మేడిశెట్టి వెంకట రమణ లు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అర్థం కాని మిలియన్ డాలర్ల ప్రశ్న



**విస్సన్నపేట,జూన్ 20 (వార్తాప్రభ) :** నవ్యాంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు పరిచే లక్ష్యంగా జెట్ స్పీడ్ తో ముందుకు వెళుతుంటే క్రింది స్థాయిలో ఏమి జరుగుతుందో అర్థం కాకుండా ఉన్నట్లు తెలుగింటి ఆడపడుచులు డైలమాలో ఉన్నారు. వివరాల లోకి వెళితే 13000 రూపాయలు తమ బ్యాంకు ఖాతాకు జమ కావలసి ఉండగా 10,900 రూపాయలు జమ కావడంతో మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఉన్నట్లు మెసుపా౦ కుమారి తెలియజేశారు. 16వ తేదీన తమ ఖాతాకు పదివేల తొమ్మిది వందల జమ కావడంతో బ్యాంకుకు వెళ్లిన సచివాలయానికి వెళ్లిన సరైన సమాధానం అప్పటికి దొరకలేదని శుక్రవారం ఉదయం సంపూర్ణ సమాచారం తమ ఫోనుకు అందడంతో ఆశ్చర్యానికి గురయ్యమన్నారు. ఈ పొరపాటు ఎక్కడ జరిగింది అనేది ప్రస్తుతానికి మిలియన్ డాలర్ల ప్రశ్నే అని ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియటం లేదన్నారు.

# దాతల సహకారంతోనే నిరుపేదల జీవితాల్లో వెలుగులు

● మనసు అనాధాశ్రమానికి నిత్యవసర వస్తువులు అందించిన గంట్ల



**సింహాచలం,జూన్ 20 (వార్తాప్రభ) :** దాతల సహకారంతోనే సమాజంలో పేదరికం తగ్గుతుందని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, నేవల్ డాక్ యార్డ్ కేటీబి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు. గంట్ల శ్రీనుబాబు ఆకాంక్షించారు. శుక్రవారం ఇక్కడ సింహాచలం రోడ్ లో ఉన్న మనసు అనాధాశ్రమానికి గంట్ల శ్రీను బాబు తన కుటుంబ సభ్యులతో కలిసి అక్కడ పిల్లలకు అవసరమైన నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ ఏడాదిలో రెండు మూడు పర్యాయాలు ఇక్కడ పిల్లలకి అవసరమైన సామగ్రిని తన పరిధి మీద అందజేస్తూ వస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా మరికొంత సామగ్రిని అందజేయనున్నట్లు తెలియచేసారు. ఈ ఆశ్రమంలో సుమారు 32 మంది పిల్లలుఉండగా వారంతా పలు పాఠశాలలు, కళాశాలల్లో ఉన్నత విద్యాభ్యాసం సాగిస్తున్నారని అందుకు సహాయం చేసిన దాతలు, కృషి చేసిన నిర్వాహకులు ప్రవీణ్ పార్వతిలను గట్ల శ్రీనుబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో సింహగిరి గ్యాస్ ఏజెన్సీ యజమాని గంట్ల కిరణ్ బాబు. మారుతి కన్వెన్షన్స్ యజమాని టి సుధీర్, గంట్ల ఎరుకులమ్మ, సత్యవతి, శివాజీ, హర్ష వర్ధన్, హనీష, పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం



**తిరువూరు,జూన్ 20 (వార్తాప్రభ) :** 1వ సచివాలయం పరిధి లోని 1,2 వార్డులకు సంభందించిన విఆర్ఓ విధి నిర్వహణ లో అలసత్వం. వివిధ పనుల నిమిత్తం కార్యాలయం కు వచ్చేవారికి అందుబాటులో ఉండటం లేదని సర్వత్రా ఆరోపణలు. ఫోన్ చేస్తే ఎప్పుడో గాని స్పందించరని,నేను ఆ సచివాలయం విఆర్వో కాదని నిర్లక్ష్యం గా సమాధానం చెపుతారని... దీంతో క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్ ల కోసం రోజుల తరబడి కాళ్లరిగేలా తిరిగినా తమ పనులు కావటం లేదని స్థానికులు ఆవేదన. అధికారులు స్పందించి వీఆర్వో పై చర్యలు తీసుకోవాలని, లేని పక్షం లో... ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వెళ్లి తమకు న్యాయం చేయాలని కోరనున్నట్లు పలువురు తెలిపారు.

# కమ్మ సామాజిక వర్గాన్ని అవమానించే ప్రయత్నం చేస్తే సహించేది లేదు పరుచూరి రామకృష్ణ



**హనుమాన్ జంక్షన్,జూన్ 20 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నిన్న బుధవారం పల్నాడు జిల్లాలో వైఎస్ఆర్‌సీపీ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించే సందర్భంలో కమ్మ సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. ఈ వ్యాఖ్యలను కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ తీవ్రంగా ఖండిస్తూ, జగన్‌ను బాధ్యతాయుతంగా వ్యవహరించారని ఆరోపించారు. జగన్ మోహన్ రెడ్డి కమ్మవారి చరిత్ర తెలియకపోతే మేము చరిత్ర పుస్తకాలు పంపిస్తాం వాటిని చదివి జ్ఞానం పెంపొందించుకోవాలని కోరుతున్నామని కమ్మవారిని కమ్మవారి చరిత్రను చిన్నచూపు చూస్తే సహించేది లేదని నాటి స్వాతంత్ర నుండి నేటి రైతు పోరాటం వరకు కమ్మవారు అనేక రంగాలలో ప్రముఖ పాత్ర పోషించారని ఇలాంటి గొప్ప చరిత్ర కలిగిన సామాజిక వర్గాన్ని అవమానించే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సమితి గౌరవ సలహాదారులు రాజశేఖర్ మాట్లాడుతూ "వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పల్నాడులో ఆత్మహత్య చేసుకున్న తన పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించడం మానవత్వం గల చర్యగా అభినందనీయం. అయితే, ఈ సందర్భాన్ని రాజకీయంగా దుర్వినియోగం చేస్తూ, కమ్మ సామాజిక వర్గాన్ని అవమానించేలా, అపహాస్యం చేసేలా వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకరం మరియు ఖండనీయం. ఇలాంటి వ్యాఖ్యలు సామాజిక సామరస్యాన్ని దెబ్బతీస్తాయి, వర్గాల మధ్య విభేదాలను రెచ్చగొడతాయి. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే, పరిణామాలు తీవ్రంగా ఉంటాయని జగన్‌ను హెచ్చరిస్తున్నాము అని అట్లూరి రాజశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు, లింగం వెంకట గోపీనాథ్, ఈడ్పుగంటి రవి కిరణ్, కోశాధికారి కోటపాటి పిచ్చియ్య చౌదరి, సహాయ కార్యదర్శి పొట్లూరి సత్య పనేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు

# వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇంకా అధికారంలో ఉన్నారని భ్రమలో ఉన్నారు

- ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్



**విజయవాడ, జూన్ 20 (వార్తాప్రభ) :** వైసీపీ నాయకులు ఇంకా జగన్ భ్రమలో ఉన్నారంటే వారి ఉద్దేశం మీద ప్రజలకు కూడా చాలా అనుమానాలు కలుగుతున్నాయనీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్ ఒక్క ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో తక్షణమే వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలు రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్యటన నేపథ్యంలో ఉన్న ప్రాంతాలలో 144 సెక్షన్ ని అమలు చేయాలని సూచించారు. బీజేపీ కూటమిని ప్రశ్నించలేనీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, అనవసరంగా ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిం చారు. వై ఎస్ జగన్ ఇప్పటికన్నా విలువలు, శ్రేయస్సుతో కూడిన రాజకీయాలు చేయడానికి ప్రయత్నించాలని సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు అన్నిటిని ప్రజలు గమనిస్తున్నారని, ప్రజల అభివృద్ధికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కృషి చేయకపోతే వచ్చే ఎన్నికల్లో 11 అసెంబ్లీ సీట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. విగ్రహ ఆవిష్కరణల పేరిట చేస్తున్న నీచ రాజకీయాలను ప్రజలు సహించరని అన్నారు.

# ప్రజల కోసం ప్రగతి కోసం మనందరి పండగ రెవెన్యూ డే

- మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి







**విస్సన్నపేట,జూన్ 20 (వార్తాప్రభ) :** ప్రజల కొరకు వారి ప్రగతి కొరకు సత్వర సేవలందించేందుకు ప్రభుత్వం ప్రకటించిన రెవెన్యూ డే జూన్ 20వ తేదీన రెవెన్యూ ఉద్యోగులందరికీ పండుగ అని మారుతున్న కాలానికి అనుగుణంగా రెవెన్యూ శాఖలో వస్తున్న సాంకేతికతను జోడించి సత్వర సేవలు త్వరితగతిన ప్రజలకు అందించే లక్ష్యంగా నిరంతర ప్రక్రియగా జరుగుతున్నది అని మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని అందరూ ముక్తకంఠంతో నిర్వహించారు. రెవెన్యూ దినోత్సవ ఉత్సవ మహోత్సవ సంబరాల కార్యక్రమం సందర్భంగా అందరూ ఒకే గొడుగు క్రిందకు చేరటం సంతోషకరంగా ఉన్నదని ఉద్యోగంలో జాయిన్ అయిన నాటినుండి పారదర్శకమైన జవాబుదారీ పరిపాలన అందించడంతోపాటు త్రికరణ శుద్ధితో ప్రజలు ముఖ్యంగా రైతులు సమస్యలను పరిరక్షించడానికి ప్రతి ఒక్కరి కృషి కరోనా తుఫాన్ వరదలు వంటి సమయాలలో ముందస్తు రక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు మార్గదర్శకులుగా మనం ఎన్నోసార్లు ఒక యజ్ఞం వలే ముందడుగు వేయటం అందరికీ తెలిసిందే అని ఆమె గుర్తు చేశారు . మన నడవడిక ప్రవర్తన సేవలు రెవెన్యూ శాఖ ఉన్నతికి దోహదపడే విధంగా సమిష్టిగా అడుగులు వేయాలని రెవెన్యూ కుటుంబంలో మనం ఒకరమైనందుకు ప్రజలతో పై అధికారులతో మర్యాదగా నడుచుకుంటూ మన రెవెన్యూ శాఖ నిర్ణయాలను గౌరవించుతూ చట్టాలు అమలుపరిచే సమయంలో సమున్నతమైన ఆశయాలకు కులమత రాజకీయాలకతీతంగా ఎట్టి పరిస్థితులలో భంగం కలగకుండా అంతఃకరణ శుద్ధిగా ఆత్మ ప్రబోధానుసారం ఈరోజు మనంప్రతిజ్ఞ చేయడం మన లక్ష్యసాధనకు అకుంఠిత దీక్షకు పరమపద సోపానంకు మనమందరం గర్వపడే విధంగా ఉన్నదని ప్రభుత్వ పరిపాలనలో భూములకు సంబంధించిన రికార్డులను నిర్వహణ కులం ఆదాయం నివాసం డెత్ బర్త్ రైతు వారి పాస్ బుక్కులు సర్టిఫికెట్లు జారీ కొరకు గ్రామస్థాయి-ంలో వీఆర్వో నుండి జిల్లా స్థాయిలో కలెక్టర్ వరకు రెవెన్యూ శాఖ పరిపాలన మూల స్తంభంగా ఉండటం భూతగాదాల పరిష్కారంలో రెవెన్యూ శాఖ ప్రధాన పాత్ర పోషించడం సర్వత్ర తెలిసిందే అని చెప్పారు. నాటి బ్రిటిష్ పరిపాలన 17 93 సంవత్సరం నుండి పర్మినెంట్ సెటిల్మెంట్ ప్రారంభం కాగా జమీందారీ రయ్యత్వరి మహల్ వారి పద్ధతులు రైతులకు నష్టంతో పాటు ప్రభుత్వ ఆదాయం కొరకు రైతులను పీడించడం జరిగేదని స్వాతంత్ర అనంతరం 19 47 నుండి 19 60 వరకు భూసంస్కరణలు పటాశాలల స్థిరీకరణ సమయంలో రైతులకు నేరుగా హక్కులు ఇవ్వడం ప్రారంభించారు. గ్రీన్ రెవల్యూషన్ మరియు డిజిటలైజేషన్ 1960 నుండి 1990 వరకు జరిగిన సమయంలో రెవెన్యూ రికార్డులు క్రమబద్ధీకరణ వ్యవసాయ ఆదాయం పెరగటం పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా స్థానిక పరిపాలన మార్పులు జరిగాయని ఆమె తెలియజేశారు. లిబరలైజేషన్ తరువాత 1991 - 2010 ప్రస్తుత కాలంలో డిజిటల్ ఇండియా ద్వారా రికార్డులు కంప్యూటరైజేషన్ మీ భూమి గ్రామ సచివాలయాలు మీసేవ కేంద్రాలు వలన రెవెన్యూ నిర్వహణలో పారదర్శకత వేగవంత సేవలు అందించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ డే సంబరాల కార్యక్రమంలో భాగంగా విశ్రాంత ఉద్యోగులను సన్మానించారు. ఎంపీడీవో చిన్న రాట్నాలు, కూటమి సీనియర్ నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను), తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, ఆకుల రాధాకృష్ణ, నాదెళ్ల నాగమణి, సహకార సంఘం అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్, గరిమెళ్ళ లోకేశ్వరరావు మురుగుల ప్రసాద్ వెంకటనారాయణ వేమన, పలగాని మాధవరావు, తోట కిషోర్ నవీన్ బిజెపి నాయకులు గంగిశెట్టి మధు, ఏ బాబు రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# బోనాల పండుగకు అధిక నిధులు కేటాయించాలి

**మంత్రి కొండా సురేఖ ని కలిసిన మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**మల్కాజిగిరి : జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని తెలంగాణ రాష్ట్ర సచివాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ నాలుగో అంతస్తులో మర్యాద పూర్వకంగా కలిసి మల్కాజ్ గిరి నియోజకవర్గనికి ఆషాడమాస బోనాల పండుగకు అధిక నిధులు కేటాయించాలని, నూతన దేవాలయాలకు కూడా నిధులు కేటాయించాలని, నియోజకవర్గంలోని పెద్ద దేవాలయాలకు భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనే దేవాలయాల్లో రంగం , పోతురాజుల వీరంగం చేసి దేవాలయాలకు అధిక నిధులు ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు కృషి చేయాలని మంత్రివర్యులకు వినతిపత్రం అందజేశారు. అందుకుగాను మంత్రివర్యులు సానుకూలంగా స్పందించారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశు రాం రెడ్డి, మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన బొలెరో ట్రక్

***యువకుడికి తీవ్ర గాయాలు***
***మైలవరం సి హెచ్ సి లో ప్రాథమిక చికిత్స***
***మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలిస్తుండ గా మార్గమధ్యలో యువకుడు మృతి***



**మైలవరం:జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ద్విచక్ర వాహనంపై ఒక యువకుడు మైలవరం నుంచి 30వ జాతీయ రహదారిపై మొరుసుమిల్లి వెళ్తుండగా అదే సమయంలో ఎదురుగా వస్తున్న బొలెరో ట్రక్ అదుపుతప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన చంద్రగూడెం గ్రామ సమీపం లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు ఎస్ఐ సుధాకర్ సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకొని గాయాలపాలైన యువకుడిని మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. సేకరించిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండలం,మొరుసుమిల్లి గ్రామానికి చెందిన గురిజాల సాయి(27) జేసిబి (ప్రొక్లైన్)డ్రైవర్ గా పనిచేస్తుంటాడు. గురువారం మైలవరం వచ్చి అదే రోజు రాత్రి పని ముగించు కొని తన ద్విచక్ర వాహనం పై ఇంటికి తిరుగు పయనమయ్యాడు. చంద్రగూడెం సమీపంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్దకు రాగానే అదే సమయంలో మైలవరం వైపు ఎదురుగా వస్తున్న బొలెరో ట్రక్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడ్డా సాయి కి తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్ర గాయలతో ఉన్న సాయి కి మైలవరం సి హెచ్ సి లో ప్రాథమిక చికిత్స అందించగా మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో సాయి మృతి చెందాడని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. మైలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో సాయికి పోస్టుమార్టం నిర్వహించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# యోగ శిక్షణ శిబిరం విజయవంతం




**విజయవాడ సెంట్రల్, జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గాంధీనగర్ లో గల శారదా జూనియర్ కళాశాలలో "అంతర్జాతీయ యోగ దినోత్సవం" ను పురస్కరించుకొని, యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గత వారం రోజులుగా విద్యార్థుల కోసం ప్రత్యేక యోగ శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిక్షణకు ప్రఖ్యాత ట్రైనర్ ఎం. శివ కుమార్ మార్గదర్శకత్వం వహించారు. ఆయనకు కళాశాలలో రిటైర్డ్ పి.టి. గాంధీ సహకారం లభించింది. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థులు శారీరక, మానసిక ఆరోగ్యం కోసం యోగా ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నారు. ప్రతి రోజు ఉదయం నిర్వహించిన యోగాసనాలు, ధ్యాన సాధన విద్యార్థులలో ఉత్తమ స్పందన పొందాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కుందా రామనారాయణ, ప్రిన్సిపాల్ లుక్కా శ్రీధర్ అలాగే అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది యాక్టివ్ గా పాల్గొన్నారు. విద్యార్థులకు ఆరోగ్యానికి ప్రాధాన్యత కల్పించేలా ఈ తరహా కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలనే సంకల్పంతో కళాశాల యాజమాన్యం ఈ శిక్షణ శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసింది.

# కార్గిల్ వీరుడు గోపయ్య దేశం కోసం చేసే సేవలు మరువలేనివి

**కోదాడ, జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)–** కార్గిల్ వీరుడు నాయక్ గోపయ్య దేశం కోసం చేసిన సేవలు మరువలేని అని ఆర్మీ ఆఫీసర్లు అవల్దార్ రమేష్ రెడ్డి, అవల్దార్ కింగ్ ఆల్ లక్ష్మణ్, సుబేదార్ పనాంజి, అహల్దార్ సయ్యాజి లు అన్నారు. ఐ వి ఓ సూర్యపేట జిల్లా ఆధ్వర్యంలో కోదాడలో నాయక్ గోపయ్య 1999 కార్గిల్ యుద్ధ వీరుడు భారత ప్రభుత్వం తరపున వీరమరణం పొందిన నాయక్ గోపయ్యకు ఢిల్లీ ఆర్మీ హెడ్ నుంచి అవార్డునుగోపయ్య భార్య వీరనారి శారదకు శుక్రవారం అందించారు. గూండా మధుసూదన రావు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ వింగ్ ప్రెసిడెంట్ పైడిమర్రి సత్యబాబు, ఎంఈఓ సలీం షరీఫ్, మెటల్స్ వై ఉపేందర్ రావ్, కే వెంకన్న, జే వెంకన్న, ఐ వి ఓ యూత్ కమిటీ సెక్రటరీ నవీన్ గోవింద్, జగనీ ప్రసాద్, రహీం, భరత్, కే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి యోగ యోగ్యమైనది

- **21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేద్దాం.**
- **బిజెపి నేత రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జూన్ 20 (వార్తాప్రభ):**అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రేపు 21న శనివారం మియాపూర్ డివిజన్ మయూరి నగర్ పార్క్ లో నిర్వహించనున్న యోగ కార్యక్రమానికి భారతీయ పార్టీ సీనియర్ నాయకులు పట్టాభిరామ్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు,పురుషులకు టీ షర్ట్స్ అందించే కార్యక్రమం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభింప చేయడం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ జీవితం ఆరోగ్యంగా,నిత్యం ఉషారుగా,అనారోగ్య రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం ఒక గంట సేపు యోగాసనాలు వేసి ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నించాలని సూచిస్తూ రేపు జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచిస్తూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్,లక్ష్మణ్ ముదిరాజ్,మహేష్ యాదవ్,గణేష్ ముదిరాజ్, ఆంజనేయులు సాగర్, శ్రీనివాస్,కృష్ణ,పాపయ్య,అరవింద్ రాము,రాజేందర్,మొదలగు వారు పాల్గొన్నారు

# సమాజ సేవకు యువత ముందుకు రావాలి

- **మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి**
- **నేరేడ్ మెట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ , పెన్సిల్ కిట్ లపంపిణీ**





**మల్కాజిగిరి జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి):** యువకులు సమాజ సేవ చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింతమంది ముదుకువస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నేరేడ్ మెట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ , పెన్సిల్ కిట్ లను అయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఎంతో నాణ్యంగా అందిస్తున్నందుకు ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వారి సంఖ్య పెరుగుతోందని, బడిబాట కార్యక్రమం కూడా విజయవంతంగా పూర్తి చేసారని మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్ తో పాటు మధ్యాహ్నం భోజనం కూడా అందిస్తుండడంతో చాలామంది ఇక్కడ చదువుకునేందుకు ఇష్ట పడుతున్నారని చెప్పారు. స్థానిక యువకులు వినీత్, జగదీశ్, సాయి విద్యార్థులకు అవసరమైన కిట్ అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేరేడ్ మెట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, బద్దం పరశు రామి రెడ్డి, మేకల రాము యాదవ్, గుత్తి చందు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ సమగ్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ధ్యేయం

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జూన్ 20 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ సమగ్ర, సంతులిత,అభివృద్దే తన ధ్యేయం అని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల హెచ్ఏఎల్ కాలనీలో హెచ్ఎండిఏ నిధులు ద్వారా రూ. 4 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శేరిలింగంపల్లి శాసనసభ్యులు,పీఏసీ ఛైర్మెన్ అరేఖపూడి గాంధీ తో కలిసి పాల్గొని శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రతీ కాలనీలో మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని,పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని, స్థానికవాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని,డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ ఏఈ క్రాంతికిరణ్,డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్ యాదవ్,హాల్ కాలనీ సొసైటీ ప్రెసిడెంట్ పరశురామ్, జనరల్ సెక్రటరీ సిద్దయ్య,శంకర్, నరేంద్ర, కిషోర్ సుబ్బారెడ్డి, లింగారెడ్డి,మల్లేష్ యాదవ్,పవన్, శశాంక్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గొందళి సమాజ్ సంఘం ను బీసీ జాబితాలో చేర్చండి.

**బీసీ.కమిషన్ ఛైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు వినతి పత్రం అందజేసి ఏక్నాథ్ దుగ్గే.**




**కూకట్ పల్లి, జూన్20(వార్తాప్రభ):** తెలంగాణ రాష్ట్ర గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్నాథునికే వారి సంఘం సభ్యులు,గొందలి సంఘం కళాకారులతో ఖైరతాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఛైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ను గొందళి సమాజ్ సంఘం ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి బీసీ జాబితాలో చేర్చాలని వినతి పత్రం అందజేసిన శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు,తెలంగాణ రాష్ట్ర గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్ నాథ్ దుగ్గే. ఈ సందర్భంగా ఏక్ నాథ్ మాట్లాడుతూ గొందళి సమజ్ సంఘం పడుతున్న ఇబ్బందులను బీసీ కమిషన్ ముందు గొందళి సంఘం కళాకారులతో వివరంగా ఆటపాటలతో చూపించిన గొందళి సమాజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్నాద్ దుగ్గే ఇప్పుడిప్పుడే తమ పిల్లలు పై చదువులు చదువుతున్నారు పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం గొందళి సమాజ సంఘం ను బీసీ జాబితాలో చేర్చడం వల్ల వారికి క్యాస్ట్ సర్టిఫికెట్లు, కులం సంఘం భవనాలు తదితర సర్టిఫికెట్లు ప్రభుత్వ నుండి అందుతాయి కావున రాష్ట్ర ప్రభుత్వం తమ విన్నపమును దృష్టిలో పెట్టుకొని తమ కులమును బీసీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి విన్నవించారు. బీసీ జాబితాలో తమ కులం లేకపోవడంతో తమ పిల్లలు,తము చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చాలా ఏళ్లుగా తమ గోడు వెల్లబోసుకుంటున్నామని గత ప్రభుత్వంలో సైతం వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి స్పందన లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమ సంఘమును బీసీ జాబితాలో చేర్చి తమ సమస్యలు పరిష్కరించాలని బీసీ కమిషన్ ఛైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు వినతి పత్రం అందజేసిన శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు,తెలంగాణ రాష్ట్ర గొందళి సమజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్ నాథ్ దుగ్గే. సానుకూలంగా స్పందించిన ,బీసీ కమిషన్ ఛైర్మన్ గోపిశెట్టి నిరంజన్ సమస్యను రాష్ట్ర ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గొందళి సమజ్ సంఘం సభ్యులు, కళాకారులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నేత ఎం సుదర్శన్ రావు సేవలు మరువలేనివి...

***మండలి విపక్ష నేత ఎస్ మధుసూదనాచారి***



**కూకట్ పల్లి, జూన్ 20(వార్తాప్రభ)**తెలంగాణ ఉద్యమ నేత ఎం సుదర్శన్ రావు సేవలు చిరస్మరణీయమని మండలి విపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి అన్నారు. ఏం సుదర్శన్ రావు జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లో జరిగిన పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనఏం సుదర్శన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితిలో ఏం సుదర్శన్ రావు కీలక భూమిక పోషించారని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం కృషి చేసిన ఎం సుదర్శన్ రావు ఎంతోమంది నాయకులకు ఆదర్శనీయమని కొనియాడారు. ఎమ్మెల్సీ కురుమయ్యగారి ఎమ్మెల్సీ నవీన్ రావు, వద్దేపల్లి రాజేశ్వరరావు, ప్రముఖ సంఘ సేవకులు కురుమయ్యగారి కొండలరావు,ఎం అభిలాష్ రావు, బిజెపి కోరుట్ల ఇన్చార్జ్ సురభి నవీన్ రావ్, కపిల్ రాజు, గజ్జల నగేష్, పి రఘునందన్ నేత, రామ్మోహన్ రావు, దుర్గారావు, దేవేందర్రావు, డి భాస్కర్ రెడ్డి, కన్నయ్య ,బిక్షపతి, మాచర్ల భద్రయ్య, సిహెచ్ అనిల్, లక్ష్మణ్, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# నూతన ఈవో మహేందర్ గౌడ్ కు ముచర్ల అభినందన.



**హైదరాబాద్ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం కు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కార్యనిర్వహణ అధికారి మహేందర్ గౌడ్ ని మర్యాదగాపూర్వకంగా కలిసిన మాజీ దేవస్థానం బోర్డ్ సభ్యులు ముచర్ల ఆంజనేయులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణం ఏర్పాట్లు గురించి చర్చించడం జరిగింది. మాజీబోర్డ్ సభ్యులు ఆంజనేయులు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరగా దర్శనం అయ్యే విధంగా ఏర్పాటు చేయాలని ఈవో కి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో షరాఫ్ సంతోష్ కూతురు నరసింహ గౌతమ్ రెడ్డి పుష్పలత పాల్గొని ఈవో కి సూచనలు ఇవ్వడం జరిగింది.

# పోతులూరి కుంటను ఆక్రమించిన కాంగ్రెస్ నాయకుడు మోత్కూరి

**వంద ఎకరాకు నీరు ఇచ్చే చెరువు కాపాడండి**
**అధికారులకు ఫిర్యాదు చేసిన రైతులు**






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్ మండల పరిధిలో గల గరీబు పేట గ్రామం నివాసులు, పోతులూరి కుంట చెరువు క్రింద సాగు చేసే రైతులు సుమారు వంద ఎకరాలు సాగు చేసుకుంటున్నామని పోతులూరి కుంట నీటి పై ఆధార పడిన వారమని కుంట ప్రాంతం భూమి సుమారు ఎనిమిది ఎకరాలు భూమిలో కొత్తగూడెం ప్రాంతం రామవరం నివాసి కాంగ్రెస్ నాయకులు మోతుకూరి ధర్మరావు పోతులూరి కుంట చెరువుని ఆక్రమించుకొని జెసిబి సహాయంతో లెవల్ చేస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు పోతులూరి కుంట చెరువు నీటితో వంద సంవత్సరాల పై చిలుకు కాలం నుండి మా తాతలు, తండ్రులు, మేము వ్యవసాయం చేసుకుంటున్న మనీ భూమి సదరు కుంట రెవిన్యూ పరిధిలో గల ప్రభుత్వం భూమి ఉన్నదని కాంగ్రెస్ నాయకులు ధర్మరావు గరీబ్ పేట , ప్రాంతం మాజీ ఎంపీటీసీ బోయిన భద్రం అండదండలతో జెసిపి సహాయంతో ఆ చెరువును లెవెల్ చేస్తున్నారని ఆ గ్రామ రైతుల జీవనాధారం కోల్పోతున్నామని కోరుతూ పోతులూరి కుంట చెరువును రక్షించాలని కోరుతూ అక్రమన దారుణపై చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు ఫిర్యాదు చేశారు

# అహ్మద్ గూడ డబుల్ బెడ్ రూమ్ కాలనీ, రాజీవ్ గృహకల్ప కాలనీలకు బస్సుల సంఖ్యను పెంచండి.

**ఈగ రాజు శ్వేతా ముదిరాజ్,**



**కీసర, దమ్మాయిగూడ, జూన్ 20:(వార్తా ప్రభ)**దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోనిఅహ్మద్ గూడ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, మరియు రాజీవ్ గృహకల్ప కాలనీలల్లో బస్సుల సంఖ్యను పెంచాలని కుషాయిగూడ బస్సు డిపో మేనేజర్ మహేష్ కుమార్ ని కలిసి బస్సుల కొరత గురించి బస్సులు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందుల కొరకు డిపో మేనేజర్ కు వివరించగా సానుకూలంగా స్పందించి బస్సుల సంఖ్య ను పెంచుతామని హామీ ఇచ్చారు. గతంలో రెండు బస్సులు 20 ట్రిప్పులు తిరిగేవని ఇప్పుడు కొత్త గా అహ్మద్ గూడ కాలనీ రావడం వలన జనాభా పెరిగిందని డిపో మేనేజర్ కు వివరించారు. కుషాయిగూడ డిపో నుండి ఇప్పుడు 5 బస్సులు వేస్తామని 45 ట్రిప్‌లు తిరిగే విధంగా ప్లాన్ చేసి షెడ్యూల్ ప్రకటించి ఇచ్చారు. ప్రయాణికులు కాలని వాసులు సమన్వయంతో ఉపయోగించుకోవాలని రాజీవ్ గృహకల్ప కాలనీ బి బ్లాక్ మహిళ అధ్యక్షురాలు, మరియు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ రాజు శ్వేతా ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప కాలనీ, అహ్మద్ గూడ డబుల్ బెడ్ రూమ్,ఫేస్-1 అధ్యక్షులు విజయ్ కుమార్, అహ్మద్ గూడ పేస్ -2 అధ్యక్షుడు శ్రీహరిగౌడ్, కార్యదర్శి షేక్, ఉపాధ్యక్షులు పరశురామ్, ట్రెజరర్ యాస్మినాసుల్తానా, సంతోష్, సురేష్, రమణ, మోహన్, నర్సింగ్ రావు, విష్ణు, కధీర్, సయ్యద్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## తెలుగు రాష్ట్రాల్లో రానున్నవన్నీ 'కలర్ బుక్' ప్రభుత్వాలేనా?

తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. గతంలో రాజకీయంగా ప్రత్యర్థులుగా మాత్రమే ఉండే రాజకీయనాయకుల మధ్య ఇప్పుడు శత్రుత్వమే కాదు.. వ్యక్తిగత కక్షల వరకు పరిస్థితులు వెళ్లిపోయాయి. అందుకు తగ్గట్లే విమర్శలు.. ప్రతి విమర్శలు చేసుకుంటున్నారు. లోకేశ్ షురూ చేసిన రెడ్ బుక్ రాజకీయం ఇప్పుడు అంతకంతకూ విస్తరిస్తోంది. లోకేశ్ నోటి నుంచి తరచూ వచ్చే రెడ్ బుక్ పాలన.. తెలుగు రాజకీయాల్లో సరికొత్త ఆయుధంగా మారింది. దీనికున్న క్రేజ్ ను పరిగణలోకి తీసుకున్న తెలంగాణ విపక్ష బీఆర్ఎస్ ముఖ్యనేతలు సైతం తాము పింక్ బుక్ రాస్తున్నట్లుగా పేర్కొంటున్నారు. మొదట్లో మాట వరసకు అన్నట్లుగా భావించినా.. రోజులు గడుస్తున్న కొద్దీ.. గులాబీ కీలక నేతల నోటి నుంచి తరచూ పింక్ బుక్ ప్రస్తావన రావటంతో.. తెలంగాణ రాజకీయాలు సైతం కలర్ బుక్ రాజకీయాల దిశగా అడుగులు పడుతున్నట్లుగా చెప్పాలి.ఇంతకూ ఈ బుక్ లో ఏముంటుంది? నిజంగానే అందులో ఏం రాసుకుంటారు? అన్న సందేహాలకు తావు లేకుండా విపక్షంలో ఉన్నప్పుడు లోకేశ్ తన వెంట రెడ్ కలర్ అట్ట ఉన్న పుస్తకాన్ని తన వెంట తీసుకొచ్చి.. సభలో మాట్లాడుతున్నప్పుడు కూడా ఆ పుస్తకాన్ని చూపించేవారు. నిజానికి లోకేశ్ ఇమేజ్ బిల్డింగ్ కు రెడ్ బుక్ కాన్సెప్టు కలిసి వచ్చిందని చెప్పాలి. ఆయన చేసిన సుదీర్ఘ పాదయాత్ర కంటే కూడా రెడ్ బుక్ పట్టుకొని.. "ప్రత్యర్థుల సంగతి తేలుస్తా.. అందులో అన్ని రాసుకుంటున్నా.. నా పార్టీకి చెందిన వారి ఇబ్బందుల్ని నమోదు చేసుకుంటా. అంతకంతకూ బదులు తీర్చుకుంటా' అంటూ చెప్పిన మాటలు హైలెట్ అయ్యాయి.లోకేశ్ రెడ్ బుక్ ఆయనకు కొత్త ఇమేజ్ తీసుకురావటమే కాదు.. నేతలు.. కార్యకర్తల్లో నమ్మకాన్ని పెంచేలా చేయటం మిగిలిన పార్టీలకు స్ఫూర్తిగా మారింది. అధికారం చేతిలో లేనప్పుడు అధికార పార్టీ తమను పెట్టే ఇబ్బందుల్ని మర్చిపోకుండా అన్నీ రాసుకుంటున్నా.. గుర్తు పెట్టుకుంటున్నానన్న సందేశాన్ని క్యాడర్ కు.. కార్యకర్తలకు ఇవ్వటమే ఈ బుక్ కాన్సెప్టుగా చెప్పాలి.ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తామని.. వారి బతుకుల్ని మారుస్తామని.. డెవలప్ మెంట్ దిశగా పరుగులు తీయిస్తామని.. ఉపాధి అవకాశాల్ని భారీగా పెంచేస్తామని.. రాష్ట్రాన్ని ఆర్థికంగా మరింత బలోపేతం చేసి.. ప్రజల మీద పన్నుపోటు లేకుండా చూస్తామని రాజకీయానికి బదులుగా.. ఎంతసేపటికీ మీరు నన్ను.. నా పార్టీ నేతలు.. కార్యకర్తల్ని ఆ మాట అన్నారు. ఈ మాట అన్నారు. ఆ చర్య చేశారు. ఈ పని చేశారు. ఇంతకింత మీకు తిప్పలు తప్పవన్న హెచ్చరికలు రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాల రాజకీయ పార్టీలు మరింత దూకుడుగా చేపడతాయని చెప్పాలి.ఇదంతా చూస్తే.. ఇప్పటికి మించి రానున్న రోజుల్లో మరింత ఎక్కువగా ఏ పార్టీకి ఆ పార్టీ తమదైన ఒక బుక్ ను తమ రాజకీయ ప్రత్యర్థుల కోసం సిద్ధం చేసుకుంటుందని చెప్పాలి. అదే జరిగితే.. తెలుగు రాష్ట్రాల రాజకీయాలు ప్రజల బాగు కోసం కంటే.. బదులు తీర్చుకోవటంపైనే ఎక్కువ ఫోకస్ చేయటం ఖాయం.

## సీనియర్ జర్నలిస్ట్ మాతృమూర్తి మృతి.



**మచిలీపట్నం జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం సీనియర్ జర్నలిస్ట్ భట్ట పైడేశ్వర రావు మాతృమూర్తి భట్ట భ్రమరాంబ (82)వృద్ధాప్యంతో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. శనివారం ఉదయం పెడన పట్టణంలో ఆమె స్వగృహం నందు అంత్యక్రియలు జరగనున్నాయి అని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పలువురు జర్నలిస్టులు ఓదార్చారు. ఆమె భౌతికంగా మనతో లేకపోయినా మానసికంగా ఆమె జ్ఞాపకాలు చిరకాలం గుర్తు ఉంటాయని తెలిపారు. భ్రమరాంబ భర్త ఆంధ్ర బ్యాంక్ ఉద్యోగిగా పదవీ విరమణ పొందారు. ఆమెకు ముగ్గురు కుమారులు, కుమార్తెలు మొత్తం ఆరుగురు సంతానం కలరు. కాగా బంధువులు,స్నేహితులు పెడన పట్టణంలోని ప్రముఖులు సంతాపం తెలిపారు.

## శ్రేష్టమైన యోగ




చేయాలి చేయాలి
ప్రతి రోజూ యోగ
పొందాలి పొందాలి
ఆరోగ్యం నిండుగా
తరమాలి తరమాలి
అనారోగ్యం దూరము
రావాలి రావాలి
ముఖాల్లో తేజము
పెరగాలి పెరగాలి
ఆయుస్సు మెండుగా
పోవాలి పోవాలి
కోపం దూరంగా
మానాలి మానాలి
వెంటనే బద్ధకము
చూపాలి చూపాలి
మెదడులో చురుకుదనము
వేయాలి వేయాలి
ముందడుగు బ్రతుకులో
వేడాలి వేడాలి
దైవాన్ని మనసులో
కోరాలి కోరాలి
అందరి సంక్షేమము
కావాలి కావాలి
ప్రతి ఒక్కరి ధ్యేయము

**గద్వాల సోమన్న,**
9966414580

# భారతదేశంలో పుట్టి ప్రపంచ వ్యాప్తంగా అనుసరించేదే పురాతనమైన యోగా

### ప్రతి ఒక్కరూ అలవరుచుకుని పాటిస్తే వయోభేదం లేకుండా ఆరోగ్యంగా జీవించొచ్చు
### కొత్తపేట (2 టౌన్) పోలీస్ స్టేషన్ సి ఐ చిన కొండలరావు







**విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత దేశంలో పుట్టి ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అనుసరించే పురాతనమైన యోగానిప్రతిఒక్కరు అలవర్చుకొని వయోభేదం లేకుండా ఆరోగ్యంగా జీవించొచ్చని యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని కొత్తపేట పోలీసు స్టేషన్ సి ఐ ఎస్ సిహెచ్ కొండలరావు తెలిపారు. యోగాపై ప్రజలకు , విద్యులకు అవగాహన కల్పించేందుకు శ్రీ విద్యాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అధినేత పుప్పాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ర్యాలీ నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు.విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వించిపేట గాంధీ బొమ్మ సెంటర్ సమీపంలోని శ్రీ విద్యాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వద్ద అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర అవగాహన సదస్సు,మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టూ టౌన్ సి ఐ చిన కొండలరావు ,యోగ సాధనా సమితి వ్యవస్థాపకులు సత్యనారాయణ పాల్గొని విద్యార్థుల కు యోగా పై అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ చేయడం వలన శరీరం ఆరోగ్యంగా ఉంచడంతో పాటు మనసు ప్రశాంతంగా ఉంటుందన్నారు. అనారోగ్య సమస్యల నుండి ఉపశమనం కలుగుతుందని చెప్పారు.. అనంతరం శ్రీ విద్యాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు సంపూర్ణ ఆరోగ్యం వంతులుగా ఉండే విధంగా ప్రతిరోజు యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. అంతర్జాతీయ యోగా దినాన్ని పురస్కరించుకొని తమ విద్యార్థులకు యోగ పట్ల మరింత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని అవగాహన ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. యోగా వల్ల ప్రతి ఒక్కరూ నిత్య యవ్వనంతో నూతనోత్సాహాన్ని పొందడం ద్వారా ఆరోగ్యవంతులుగా జీవించగలుగుతారన్నారు.. యోగాసనాల ద్వారా శరీరక మానసిక ఒత్తిడిని అధిగమించి ప్రశాంతమైన జీవితాన్ని గడపగలుగుతారన్నారు. యోగాసనాలను ప్రజల జీవన శైలిలో ఒక భాగంగా చేసేందుకు యోగాంధ్ర కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. అనంతరం పంజా సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ బోధనా సిబ్బంది, విద్యార్థుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యోగా పై చిత్రలేఖనం లో తమ తమ ప్రతిభను చాటిన జి ఎన్ ఆర్ పాఠశాల విద్యార్థులు








**విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ రామరాజ్య నగర్ జిఎన్ఆర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో శుక్రవారం యోగా దినోత్సవ సన్నాహక కా ర్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా పాఠ శాల విద్యార్థులం దరికీ యోగా గురించి చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులందరూ సుమారు 300కు పైగా చిత్రాలను గీశారు. యోగా గురించి విద్యార్థులు గీసిన ఈ చిత్రాలు తల్లిదండ్రులకు వారి పరిసరవాసులకు అవగాహన కలిగించేలా కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ చిత్రాలలో ఉత్తమమైనటువంటి చిత్రాలను పాఠశాలలో ప్రదర్శించించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల పదవీ విరమణ చిత్రకళ ఉపాధ్యాయులు జి వెంకట్రావు నిర్వహించారు. ఈ చిత్రాలన్నిటిలో యోగ గురించి విద్యార్థుల ఆలోచనలు, యోగ ఉపయోగాలు అన్నీ కూడా ప్రతిబింబించాయి. అలాగే శుక్రవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు అందరితో యోగ ఆంధ్ర 2025 జిఎన్ఆర్ ఆకారంలో విద్యార్థులను కూర్చోబెట్టి యోగాసనాలు చేయించారు. ఈ ఆకారాలలో విద్యార్థులు చాలా చక్కగా ఇమిడిపోయి యోగ ఆవశ్యకతను విద్యార్థులు అర్థం చేసుకునే విధంగా పాఠశాల పదవీ విరమణ వ్యాయామ ఉపాధ్యాయులు జి సురేష్ బాబు, పాఠశాల తెలుగు పండితులు ఆర్ బి ఉదయ్ కిరణ్ నిర్వహించారు. అలాగే గత వారం రోజులుగా పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం గంటపాటు యోగా కార్యక్రమాలలో శ్రీ వెంకటేశ్వర యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో కళాధర యోగి గురూజీ మునగంటి నాగేశ్వరరావు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాలన్నిటిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి వి రవికుమార్ ఆలోచనల ద్వారా నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వంటివి అలవాడతాయని, అలాగే ఇప్పుడు నేర్చుకున్న ఈ అంశాలను జీవితాంతం విద్యార్థిని పాటిస్తూ తోటి వారికి కూడా వీటి ప్రాముఖ్యతను వివరించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ వి ఎన్ గణేష్, జమీల, భాను, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తు నివారణకు వి ఎమ్ సి అధికారులు, సిబ్బంది మోక్ డ్రిల్





**విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మి షా ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఊర్మిళ నగర్, పాత రాజరాజేశ్వరి పేట, జోజి నగర్ పరిసర ప్రాంతాలలో భారీ వర్షం, వరదలు వచ్చిన సమయంలో ఎటువంటి చర్యలు తీసుకోవాలి వంటి అంశాలపై అవగాహన కల్పించారు.వర్షాలు కురిసినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి వంటి అంశంపై ప్రజలకు మైకులు ద్వారా చైతన్యం కల్పించారు, లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల వద్దకు వెళ్లి భారీ వర్షాలు కురిసినప్పుడు వరదలు వచ్చినప్పుడు వారికి దగ్గరలో ఉన్న పునరావాస కేంద్రాలు గురించి తెలిపారు. వర్షం తీవ్రత ఎక్కువైనా, వరదలు వచ్చినా వెంటనే ఆ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు వారి తోటి వారికి పునరావసా కేంద్రాల గురించి తెలియపరిచి, వారిని కూడా అక్కడికి తరలించాలని తెలిపారు. విపత్తు సమయంలో ప్రజలకు సహాయపడటానికి వచ్చే సచివాలయం సిబ్బందికి సహకరించాలని తెలిపారు. ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళిక సిబ్బంది సమన్వయంతో జరిగిన ఈ మోక్ డ్రిల్ లో , భారీ వర్షాలు కురిసినప్పుడు ఎక్కువగా నీరు నిల్వ ఉండే ప్రదేశాలు, అక్కడ ఇంజనీరింగ్ ప్రజారోగ్య సిబ్బంది తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాల్సిన పనులు మోక్ డ్రిల్ రూపం లో చేశారు.కేవలం మోక్ డ్రిల్లో నే కాకుండా ప్రజలకు చైతన్యం పరిచేందుకు మైకుల ద్వారా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు వర్షాకాలం మొత్తం భారీ వర్షాలు మరియు వరదలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలపై చైతన్యం పరుస్తున్నారు విఎంసి సిబ్బంది. ప్రతి సచివాలయంలో వీటిని సూచించే డిస్ప్లే బ్యానర్లు పెట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు సచివాలయం సిబ్బంది. ఒకవైపు అవగాహన కల్పించడమే కాకుండా మరోవైపు శాశ్వత పరిష్కారం కోసం అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సానిటరీ సూపర్వైజర్ సోమ్రాజు, ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగ ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలి

### ఇగ్నో సీనియర్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ డి ఆర్ శర్మ






**విజయవాడ పశ్చిమ, జూన్ 20: (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతి వ్యక్తి జీవితంలో యోగ సాధన ఒక భాగంగా మారాలని ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక కృష్ణవిద్యాలయం (ఇగ్నో) సీనియర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ డిఆర్ శర్మ అన్నారు. కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఇగ్నో కార్యాలయంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ భారతీయ వారసత్వ సంపద అయిన యోగ కు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి రావటం ప్రతి భారతీయుడికి గర్వకారణం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగాకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని, దీన్ని గుర్తించి ప్రతి పౌరుడు యోగ సాధన తో పరిపూర్ణ మానవుడిగా మారడానికి సాధన చేయాలన్నారు. యోగ శిక్షకులు డి. హేమచంద్రరావు ఇగ్నో బృందం తో యోగ సాధన చేయించారు. సూర్య నమస్కారాలు చేయాల్సిన విధానాలను వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్. సాంబశివరావు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి ప్రసాద్ బాబు, డాక్టర్ సుమలత ఇగ్నో సిబ్బంది పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య ని మర్యాదపూర్వకంగా కలిసిన నమ్మి భాను ప్రకాష్





**విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగుదేశం పార్టీలో జగ్గయ్యపేట మండల ఎన్నికల పరిశీలకులు గా బాధ్యతలు చేపట్టిన సీనియర్ తెదేపా నాయకులు నమ్మి భాను ప్రకాష్ శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య ని మర్యాద పూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆదేశాలతో జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండల సంస్థాగత ఎన్నికల పరిశీలికలుగా వెళ్లిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ జగ్గయ్యపేట నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పెనుగంచిప్రోలు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు సీతారామయ్య ని పెనుగంచిప్రోలు లో వారి నివాసంలో కలిసి మండల పరిధిలో ఉన్నటువంటి పది హేను గ్రామాల స్థితిగతులు, తెదేపాలో చురుకైన నాయకుల వివరాలు, తెదేపా ని ఎక్కడ బలోపేతం చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలి తదితర విషయాలు గురించి క్షుణ్ణంగా చర్చించారు.

## వడ్డీ పడకుండా పన్ను చెల్లించుటకు జూన్ 30 ఆఖరి తేదీ

### విజయవాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి. సృజన

**విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగర ప్రజలు విజయవాడ నగర పాలక సంస్థకు చెల్లించే వివిధ పన్నులు వడ్డీ పడకుండా చెల్లించుటకు ఆఖరి తేదీ జూన్ 30, 2025 అని డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి. సృజన శుక్రవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలందరూ తమకు వర్తించే వివిధ పనులైన ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్ను, డ్రైనేజ్ పన్ను, నీటి పన్ను సకాలంలో చెల్లించవలసిందిగా కోరారు. పన్నులు చెల్లించిన యెడల జులై 1, 2025 నుండి వడ్డీ పడుతుందని తెలిపారు. కావున నగర ప్రజలందరూ వడ్డీ పడకుండా, సకాలంలో పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## ఫెర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ

### నాణ్యమైన ఎరువులు పురుగు మందులు విక్రయించాలి...ఎంఏఓ హిమబిందు



**చేజర్ల జూన్ 20 (వార్తాప్రభ)** జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నెల్లూరు వారి ఆదేశాల మేరకు చేజర్ల మండలం ఆదురుపల్లి లో చేజర్ల మండల వ్యవసాయ అధికారి పి.హిమబిందు శుక్రవారం ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీల్లో భాగంగా రైతులకు నాణ్యమైన ఎరువులు పురుగు మందులు మాత్రమే విక్రయించాలని తెలియజేశారు.అనంతరం ఈపాస్ మిషన్ స్టాక్ రిజిస్టర్ రికార్డులు తనిఖీ చేసినారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనది కనుక ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచుతామని మరియు నిబంధనలు అతిక్రమించిన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకొవచ్చుని హెచ్చరిక చేశారు.

## వస్త్రలత ముఠా కార్మికులకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు అందజేత

### నిరంతరం కొన సాగుతున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాలు



**విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించినా.. ఆటగాళ్లు తమ సాధనకు విరామం ఇవ్వరు.అలాగే రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తు కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలకమైన పాత్ర పోషించిన జనసేన సైనికులు కూడా నిత్య సాధన ఆటగాళు లాగా విరామం లేకుండా ఇంకా ఇంకా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని కొనసాగిస్తూనే వున్నారు. ఆ క్రమంలో భాగంగా విజయవాడ వన్ టౌన్ వస్త్రలత ప్రాంగణంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లను ముఠా కార్మికులకు మరియు వస్త్రలతలో పనిచేస్తున్న గుమస్తాలకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ అధ్యక్షులు వేంపల్లి గౌరీ శంకర్ , 38వ డివిజన్ అధ్యక్షులు తమ్మిన లీలా కరుణాకర్ , విజయవాడ నగర సంయుక్త కార్యదర్శి గన్ను శంకర్ , ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ మెంబర్ గంజి పవన్ మరియు పలువురు జనసైనికులు పాల్గొన్నారు కాగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నజనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామన్నారు.

# విశాఖ బీచ్ లో జరిగే యోగ ప్రదర్శనలో ఇద్దరు కృష్ణా జిల్లా యోగ మాస్టర్ లు

**మచిలీపట్నం జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ నెల 21 వ తేదీన విశాఖపట్నం బీచ్ లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం కు కృష్ణాజిల్లా నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరుయోగ మాస్టర్ లను అధికార పూర్వకంగా పంపించింది. రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో మచిలీపట్నం కు చెందిన యోగ మాస్టర్ ముదిగొండ శాస్త్రి,గుడివాడ కు చెందిన యోగ మాస్టర్ కె సింధూలు విజేతలుగా నిలిచారు.యోగ గురువులు ముదిగొండ శాస్త్రి యోగా నినాదాలు పోటీలలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. అలాగే మరో యోగ గురువు కె. సింధు సోలో యోగ ఆసనాల పోటీలలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం పొందారు.వీరిద్దరినీ జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అభినందిస్తూ ప్రత్యేక వాహనం ఏర్పాటుచేసి విశాఖపట్నం పంపారు.యోగా గురువులు ముదిగొండ శాస్త్రి 79 సంవత్సరాల వయసులో కూడా ఎంతో ఉత్సాహంగా యోగా మాస్టర్ ట్రైనీ గా 25 రోజుల నుంచి వివిధ



సందర్భాలలో వ్యాయామ ఉపాధ్యాయులకు,మచిలీపట్నం నగర పాలక సంస్థ ఉద్యోగులకు,మండల పరిషత్ ఉద్యోగులకు,లేడీ యాంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, లేడీ యాంప్తిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రాంజీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల,నిమ్మకూరు గురుకుల పాఠశాల,నిమ్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యోగ శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ నేపథ్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇటీవల మంత్రులు కందుల దుర్గేష్,సత్య కుమార్ యాదవ్, తదుపరి మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావులు ముదిగొండ శాస్త్రి , కె సింధూ లను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించివిశాఖ వెళుతున్న వీరిద్దరికీ ప్రసంశా పత్రాలు అందచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ మెగా ఈవెంట్ లో వీరిద్దరూ విశాఖపట్నం బీచ్ లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎదుట యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయనున్నారు.

## కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చిట్టి బాబుకు మెప్మా ,ఆర్పీల సన్మానం



**ఇబ్రహీంపట్నం, జూన్ 20(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత మొట్టమొదటి చైర్మెన్ గా ఎన్నికైన చెన్నుబోయిన చిట్టిబాబు ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు కొండపల్లి మున్సిపాలిటీ మెప్మా సిబ్బంది మరియు ఆర్పీ లు, మహిళలు. చిట్టిబాబు దంపతులను శాలువా మరియు పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.అందరినీ ఆత్మీయంగా పలకరించే వ్యక్తి చిట్టిబాబు అని, ఇలాంటి నాయకుడికి చైర్మన్ పదవి రావడం సంతోషకరమని తెలిపారు.ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ మెప్మా సిబ్బందికి, ఆర్పీలకు, ముఖ్యంగా మహిళలకు ఎలాంటి సమస్యలున్న వెంటనే అధికారులు మరియు అధినాయకులతో మాట్లాడి పరిష్కారం చేస్తానని, అన్నివేళ అందరికి అందుబాటులో ఉంటూ ప్రజలకు సంక్షేమ మందు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీ.ఎం.ఎం శ్రీధర్, సి.ఓ లు వెంకన్న, వెంకట నరసమ్మ మరియు మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు టిడిపి ముస్లిం మైనార్టీ నాయకుల సత్కారం

### *శాలువా మరియు పుష్పగుచ్ఛంతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు*





**ఇబ్రహీంపట్నం,జూన్ 20(వార్తా ప్రభ ప్రతినిధి)**కొండపల్లి మున్సిపాలిటీ మొట్ట మొదటి చైర్మెన్ గా ఎన్నికైన టిడిపి సీనియర్ నాయకులు చెన్నుబోయిన చిట్టి బాబు కు టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చైర్మెన్ మరియు వైస్ చైర్మన్ లను శాలువా మరియు పుష్పగుచ్ఛం తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీకి కోసం అండగా నిలబడి చారిత్రాత్మక విజయం సాధించి సంవత్సరాలు గడిచిన న్యాయ పోరాటంలో విజయం సాధించి చైర్మన్ గా ఎన్నికవటం శుభ పరిణామం అని తెలిపారు. ఎన్నో అడ్డంకులు సృష్టించిన వాటన్నిటిని తట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నాయకుడు లోకేష్, స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అండదండలతో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఈ విజయం ప్రతి కార్యకర్త విజయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు షేక్ ముస్తఫా,సర్వర్ సాహెబ్ ( గోరే),షకీల్, కరీముల్లా,గాలి షాహిద్,పఠాన్ రఫీ,షేక్ అబ్దుల్ ఖాదర్,మాహాబుబ్, అప్సర్, జిలాని, షమీయుల్లా, ఇమ్రాన్ తదితరులు

## కొల్లు రవీంద్ర జన్మదినం పురస్కరించుకొని చీరలు, దుప్పట్లు పంపిణీ.



**మచిలీపట్నం జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక 4వ డివిజన్ లో శుక్రవారం డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కరెడ్ల సుశీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి 50 మందికి చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్పొరేటర్ పినిశెట్టి ఛాయాదేవి గారు 19వ డివిజన్ కార్పొరేటర్ దేవరపల్లి అనిత , పాలపర్తి పద్మజ, లక్ష్మీ నాంచారమ్మ, నగిలి వసంతకుమారి, మోదుగమూడి వెంకటేశ్వరరావు , డివిజన్ వైస్ ప్రెసిడెంట్ దాసరి బాలు , సెక్రెటరీ పెద్ది రంగారావు , పూర్ణ , ప్రసాద్ డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజానికి యోగా కేంద్ర బిందువు సీనియర్ సివిల్ జడ్జ్ రామకృష్ణయ్య.




**మచిలీపట్నం జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నేడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా యోగ పై దృష్టి కేంద్రీకరించడం శుభ పరిణామం అని కృష్ణా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రధాన కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ యోగ సభ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం మచిలీపట్నం వాకర్స్ క్లబ్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రామకృష్ణయ్య ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణంలో మనుషుల పరివర్తనలో మార్పు కోసం యోగా కేంద్ర బిందువుగా పని చేస్తుందని అన్నారు. ప్రతి కుటుంబంలో యోగ దైనందిక కార్యక్రమంగా రూపొందించుకోవాలని సూచించారు. ఐదువేల సంవత్సరాల క్రితం ఋషులు అందించిన యోగ నేడు ప్రపంచానికి మార్గదర్శకం అయిందని, అందుకు భారతీయులందరూ గర్వించాలని అన్నారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికా సమస్య యొక్క కార్యక్రమాలను చట్టాల యొక్క ఆవశ్యకతను న్యాయమూర్తి వివరించారు దేశ స్థాయిలో రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయిలో మండల స్థాయిలో ఉచితంగా న్యాయాన్ని అందిస్తున్నట్లుగా తెలియజేశారు. టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఉచితంగా కూడా సలహాలు ఇస్తున్నట్లు రామకృష్ణ తెలియజేశారు. మరో ముఖ్య అతిథి మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ యోగా ద్వారా జీవితంలో నూతన ప్రక్రియ మొదలవుతుందని అన్నారు. ప్రతిరోజు ప్రాణాయామం ఆసనాలతో అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని అన్న రు. రాష్ట్ర ప్రభుత్వం హై స్కూల్ స్థాయిలో యోగాని పాఠ్యాంశంగా రూపొందించాలని బాలాజీ అన్నారు. సంవత్సరంలో ఎక్కువకాలం సూర్యుడు ఉండే జూన్ 21ని యోగ డేగ నిర్ణయించారని, ఉభయ తెలుగు రాష్ట్రాలు గర్వించే విధంగా కోట్లాదిమంది ప్రజలతో యోగాడే కార్యక్రమాలు పండగ వాతావరణ సృష్టించాయని బాలాజీ అన్నారు. యోగ డే అందరికీ పండగే అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ యోగ సభ గురువులు ఘంటసాల గుర్నాధ్ బాబు, మద్దాల చింతయ్య యోగ కార్యక్రమాలను నిర్వహించి వాటి ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం. వెంకటేశ్వర్ ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ యోగ డే ప్రతినిధులు రామిశెట్టి దుర్గాప్రసాద్, యర్ర జగన్మోహన్ రావు, ఆంధ్రప్రదేశ్ యోగ సభ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం యోగ సభ సభ్యులు ముఖ్య అతిథులను సన్మానించారు.

## యోగాతో శారీరక మానసిక వికాసం

### -జాకీర్ హుస్సేన్ కళాశాల ప్రిన్సిపాల్ జాఫర్ సాదిక్



**ఇబ్రహీంపట్నం,జూన్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి):**యోగా విద్య ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని డాక్టర్ జాకీర్ హుస్సేన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జాఫర్ సాదిక్ తెలిపారు. జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగాంధ్రా లో భాగంగా డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాలలో శుక్రవారం యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జాఫర్ సాదిక్ మాట్లాడుతూ యోగాభ్యాసం ద్వారా శారీరక ,మానసిక వికాసం కలుగుతుందన్నారు .తోటి వారికి యోగాభ్యాసం పట్ల అవగాహన కల్పించి రాష్ట్రం సంపూర్ణ ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా మారడానికి తోడ్పడాలన్నారు .ఈ సందర్భంగా విద్యార్థులు సూర్య నమస్కారాలు, మరియు సులభతర ఆసనాలు సాధన చేశారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మస్తాన్ వలి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నాగుల్ మీరా,అధ్యాపకులు రాము , బందగిబేగ్, రవి ,కృష్ణ ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఏజెంట్ ఏఐలో భారత్ కి అగ్రస్థానం






**విజయవాడ పశ్చిమ, జూన్ 20: (వార్తా ప్రభ ప్రతినిధి)**కృత్రిమ మేధస్సుకు సంబంధించిన ఏజెంటిక్ ఏఐ వినియోగంలో మన దేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని, దేశీయ వ్యాపార సంస్థల్లో 80% కి పైగా ఏ ఐ ఏజెంట్ లను తయారు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని ప్రముఖ ఆర్కిటెక్ట్ ఏఐ నిపుణుడు డాక్టర్ రాజేష్ కుమార్ వర్మ అన్నారు. కేబీఎన్ కళాశాల పీజీ కంప్యూటర్స్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం "జెనరేటివ్ ఏ ఐ అండ్ ఏజెంటిక్ ఏఐ" అనే అంశం మీద ప్రసంగ సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజేష్ కుమార్ వర్మ మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణలు చేయటంతోపాటు సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడం కోసం కంపెనీలు ఏ ఐ ని విభిన్న కోణాలలో ఉపయోగించుకుంటున్నట్లు చెప్పారు. ప్రాథమికమైన చార్ట్ బోట్స్ కే పరిమితం కాకుండా సంక్లిష్టమైన వ్యాపార సమస్యల పరిష్కారం వైపు కంపెనీలు పరిశోధన చేస్తూ ఏజెంటిక్ ఏ ఐ నిపుణులకు ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. స్వల్పమైన మానవ ప్రమేయంతో స్వయం ప్రతిపత్తి నిర్ణయాలు తీసుకోగలిగిన కృత్రిమ మేధో వ్యవస్థలను తయారు చేయటమే ఏజెంటిక్ అన్నారు. దేశంలోని 10 శాతానికి పైగా అగ్రగామి కంపెనీలు జనరేటివ్ ఏఐ అంశం మీద ప్రయోగాలు చేస్తున్నాయి అన్నారు. విద్యార్థి దశ నుంచి ఏఐ మీద సమగ్రమైన అవగాహన ఉంటే గొప్ప స్థాయి ఉద్యోగాలను అందుకోవటం చాలా తేలిక అవుతుందని వర్మ సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి కృష్ణవేణి మాట్లాడుతూ ఏఐని విస్తృతంగా వినియోగించుకోవడంలో దేశీయ సంస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారం కనుగొనే దిశగా విద్యార్థులు పరిశోధనలు చేయాలని సూచించారు. ఎస్ కే పి వి హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ బి నారాయణరావు మాట్లాడుతూ దీర్ఘకాలంలో అధిక ప్రయోజనాలను పొందేందుకు పరిస్థితులకు తగినట్లుగా మార్చుకోగలిగిన ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. కంప్యూటర్స్ విభాగాధిపతి డాక్టర్ వి టి రాం పవన్, పీజీ కోర్సెస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, పిఎల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బహు మంచిది యోగ

(ఆటవెలది పద్య మాల)

మదిని శాంతి నొసగు మహిమ గలది యోగ
మోదమిచ్చి నడుపు మోములోన
దినదినంబు సల్పు దివ్యమైనది చూడ
సోమనాఖ్యు మాట సొంపులమరు

గద్వాల సోమన్న, 9866414580

## ఓవర్ లోడ్ కంకర లారీల తనిఖీ.....

### జరిమానాలు.. విధించి కౌన్సిలింగ్ ఇచ్చిన ట్రాఫిక్ ఆర్ఎస్సై లక్ష్మణరావు



**ఇబ్రహీంపట్నం, జూన్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి):** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పనిచేస్తున్నామని ట్రాఫిక్ ఆర్ఎస్సై బి.లక్ష్మణరావు తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు మండల పరిధిలోని కాచవరం (దొనబండ) వద్ద ఓవర్ లోడుతో వెళ్తున్న కంకర లారీలు, పట్టాలు కప్పకుండా వెళ్తున్న బూడిద లారీలను శుక్రవారం తనిఖీ చేశారు. ఓవర్ లోడ్ తో వెళ్తున్న 15 కంకర, బూడిద లారీల డ్రైవర్లకు రూ.1500 చొప్పున జరిమానాలు విధించి కౌన్సెలింగ్ ఇచ్చారు. బాడీ లెవల్ లో లోడింగ్ చేయాలని, పట్టాలు కప్పాలని సూచించారు. కొన్ని లారీలను తిరిగి క్రషర్లకు పంపారు. ఓవర్ లోడ్ వల్ల కంకర రోడ్డుపై పడి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని చెప్పారు. ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలని కోరారు. లేనిపక్షంలో ఇలాగే కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యార్థులకు చక్కటి విద్యాబోధన ప్రభుత్వ ధ్యేయం

### *విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన 44వ డివిజన్ కార్పొరేటర్ రత్నకుమారి*



**విజయవాడ పశ్చిమ జూన్ 20: (వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థులకు చక్కటి విద్యను అందించడమే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి అన్నారు. శుక్రవారం స్థానిక విద్యాధరపురం సొరంగం డౌన్ లో ఉన్న జి ఎస్ ఆర్ ఎం ఎలిమెంటరీ పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్, టై ,బెల్టు, బూట్లను కార్పొరేటర్ రత్నకుమారి అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రత్నకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ, మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగానే విద్యార్థులకు పాఠశాలలు పునః ప్రారంభమైన వెంటనే పుస్తకాలు, తదితర మౌలిక సామాగ్రిని అందజేయడం జరిగిందన్నారు. 44వ డివిజన్లో ఉన్న పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాలు కల్పనకు తాను కృషి చేస్తున్నట్లు రత్నకుమారి వివరించారు. తెలుగుదేశం నాయకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ 44వ డివిజన్లో ఉన్న పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తాము కృషి చేస్తున్నట్లు వివరించారు. 44 డివిజన్ సమగ్ర అభివృద్ధి కోసం అవసరమైన కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు కిషోర్, స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మరొక నూతన వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలి.



**మచిలీపట్నం జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జీ రమేష్ కు కృష్ణాజిల్లా బీ.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం శుక్రవారం నాడు వినతి పత్రం సమర్పించినారు. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జిల్లాలో బాలుర మరియు బాలికల కళాశాల వసతి గ్రూహాలు అధిక ఆవస్యకత ఉన్నందున మ చిలీపట్నంలో మరొక నూతన వసతి గృహం ఏర్పాటు చేయాలని, మూసివేసినటు వంటి గుడివాడి పెనమలూరు, గన్నవరం హాస్టల్స్ ని అందుబాటులో ఉంచాలని, కృష్ణాయూనివర్సిటె ఒపెన్ అయిన తరువాత విద్యార్థని, విద్యార్థులు బాగాపెరిగారు కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా వచ్చి న వారికి ఇక్కడ సదుపాయాలు కల్పించాలి. లేదా జిల్లా హెడ్ కోటర్ కావున మూడు హాస్టల్స్ ని ఇక్కడే పెట్టించాలని బీ.సి సంక్షేమ హాస్టల్స్ విద్యార్థుల మెస్ మరియు కాస్మొటిక్ చార్జీలు పెంచాలని, బీసి. భవన్, బీసి స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేయాలని, అన్ని వసతి గృహాల్లో నాలుగోవ తరగతి సిబ్బందిని నియమించాలని, 8 నెలలుగా కళాశాల వసతి గృహాల్లో మెస్ చార్జీలు పెండింగ్ లో ఉన్న బిల్స్ వెంటనే మంజూరు చేయాలని, అన్ని వసతి గృహాల్లో ఇంచార్జ్ హెచ్ డబ్ల్యు ఓ వ్యవస్థ లేకుండా కొత్తగా హెచ్ డబ్ల్యు ఓ ఉద్యోగ నియమకాలు చేపట్టాలని బీసి సంక్షేమ సంఘం తరపున కోరడమైనది. డిప్యూటీ డైరెక్టర్ గారు సానుకూలంగా స్పందించి త్వరలో తగిన ఏర్పాటుకై హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ నాయకులు జోగి శివ ,చింతపట్ల నాని, భోగి రెడ్డి సుభాని ,ఎం. రామరాజు, ఎన్ అన్సారి ,జన్ను గోవింద్ ,సిహెచ్ కోటేశ్వరరావు ,ఎం గోపి, పి సాంబయ్య తదితరులు

## తహశీల్దారు కార్యాలయంలో రెవిన్యూ డే సంబరాలు



**చేజర్ల జూన్ 20 (వార్తాప్రభ)** చేజర్ల మండల తహసీల్దారు కార్యాలయంలో తహశీల్దారు బి.మురళి అధ్వర్యంలో రెవెన్యూ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.తహశీల్దారు మాట్లాడుతూ రెవెన్యూశాఖ ఉద్యోగులు ప్రతినిత్యం ప్రజల సమస్యలు పరిష్కరించే పనిలో ప్రజల కోసం కష్టపడి పని చేస్తారని ప్రజా సేవలో నిమగ్నమై పారదర్శకంగా రెవెన్యూ ఉద్యోగులు పనిచేస్తారని తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల కష్టాలకు ఫలితంగానే ఈ రెవిన్యూ డే కార్యక్రమాన్ని రూపొందిం చారని రెవిన్యూ ఉద్యోగుల గుర్తింపు కొరకు ప్రతి ఏటా జూన్ 20వ తేదీన రెవెన్యూ డే కార్యక్రమాన్ని నిర్వహించుట మంచి కార్యక్రమం అని ఆ విధంగానే ఈరోజు రెవెన్యూ సిబ్బంది సమక్షంలో అందరం కలిసి ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగినది.

## బెజవాడ కనకదుర్గమ్మ కి కన్నుల పండుగగా నృత్య కళార్చన



**విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై జగన్మాతకు నృత్య కళార్చన కన్నుల పండుగగా నిర్వహించారు.సనాతన ధర్మ ప్రచారం, లలిత కళలకు ప్రోత్సాహం అందించేందుకు గానూ సకల కళలకు ఆరాధ్యదేవతయైన ఆది పరాశక్తి, జగన్మాత శ్రీ కనకదుర్గమ్మవారి సన్నిధిలో నూతన రాజగోపురం ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 6.30 నుండి కూచిపూడి నృత్యప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది.విజయవాడ కీ చెందిన శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యలయం విద్యార్థులు భక్తి శ్రద్దలతో శ్రీ కనకదుర్గ అమ్మవారికి నృత్య కళార్చన నిర్వహించారు.నృత్యాచార్య ఎస్. శివ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు తమ ప్రదర్శనలో భాగంగా పలు భక్తి కీర్తనలకు 24 మంది లయబద్ధంగా నృత్య ప్రదర్శన చేశారు.ప్రదర్శన అనంతరం కళా బృందానికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించి,ప్రసాదములు అందజేశారు.

# క్రైస్తవ ముసుగులో వున్న ఉన్మాది ఎమ్మెల్యే వై.ఎస్.జగన్

**టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటే స్వామిదాసు**
**ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో మీడియా సమావేశం**
**రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదు**
**శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా జగన్ పర్యటనలు**



**విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** క్రైస్తవ ముసుగులో వున్న ఉన్మాది వైసిపి అధినేత, ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అంటూ తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు మండిపడ్డారు. వై.ఎస్.జగన్ హింసను ప్రేరేపించే విధంగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో ఈటె స్వామిదాసు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటే స్వామిదాసు మాట్లాడుతూ ఎమ్మెల్యే జగన్ రెడ్డి జాతరలో పొట్టేళ్లను నరికినట్టు నరికితే.. తప్పేంటి అని ప్రశ్నించటం ఆయన ఆలోచన విధానాన్ని తెలియజేస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డి నిజమైన క్రైస్తవుడు కాదన్నారు. నిజమైన క్రైస్తవుడెవ్వరు హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడరన్నారు. జగన్ ప్రవర్తన, మాటలు బట్టి చూస్తే బైబిల్ ను ఏనాడు చదివినట్లుగా లేదని తెలుస్తుందని ఎద్దేవా చేశారు. క్రైస్తవుల ఓట్లు వేయించుకోవడానికి మాత్రమే జగన్ క్రైస్తవుడ్ని అని చెప్పుకుంటూ తిరుగుతున్నాడని..2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు జగన్ కి బుద్ధి చెప్పిన ఇంకా మారలేదని.. ఇక జగన్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. టిడిపిలో ఎవరైనా ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు నాయుడు ఉపేక్షించరని క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు. టిడిపిను క్రమణ శిక్షణతో నడిపించగల సమర్థుడు సీఎం చంద్రబాబు నాయుడైతే.. ...పార్టీని క్రమశిక్షణతో నడిపించలేని అసమర్ధడు జగన్ అంటూ విమర్శించారు. ఏసుక్రీస్తు శాంతి,కరుణ,ప్రేమను పంచమన్నాడు కానీ, బైబిల్ లో ఎక్కడా హింసను ప్రేరేపించమని చెప్పలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా క్రైస్తవ సెల్ అధ్యక్షుడు ఉర్లా మోహన్ రావు, క్రిస్టియన్ సెల్ నాయకులు చాట్ల రాజ శేఖర్,దువూరి భాస్కర్, ,కొక్కిలిగడ్డ ప్రసాద్, మాధవ పాల్, బి చక్రవర్తి, యాడికి సామ్ స్వరూప్, పాస్టర్ రత్నబాబు, పాస్టర్ గాబ్రియేల్, పాస్టర్ ఏ ఎస్ వాసు, బిషప్ రబ్బుని లు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జూన్ 20 (వార్తప్రభ)**పట్టణంలో మార్కెట్ యార్డ్ నందు జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఏర్పాట్లను పరిశీలించారు . కార్యక్రమం జరగబోయే స్థలాన్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించి, పాల్గొనబోయే విద్యార్థులు, అధికారులు, ప్రజల సౌకర్యాలను పరిగణనలోకి తీసుకుని డ్రింకింగ్ వాటర్, ఆరోగ్య బృందం, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ యోగా మన శరీరానికి, మనస్సుకు ప్రశాంతతను అందించే గొప్ప సంప్రదాయం. యువత ఈ విధమైన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఈ యోగా దినోత్సవం విజయవంతం కావాలని మనం కృషి చేయాలన్నారు. అధికారులు, స్థానిక నేతలు మరియు యోగా గురువు లతో కలిసి ఏర్పాట్లను తుది రూపు ఇచ్చారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ టీ.వీ కృష్ణారావు,డీసీ చైర్మన్ ఏలూరి గోపాలరావు, తాళ్లూరు ఎంపీటీసీ బొల్లా వెంకటేశ్వరరావు, షేక్ షరీఫ్, చెన్న బాలకృష్ణ,కట్టా నవీన్ మరియు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మా పిల్లలను మా ఊరి బడిలోనే కొనసాగించాలి

**మైలవరం ఎం ఇ ఒ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టిన విద్యార్థుల తల్లిదండ్రులు**
**సంఘీభావం తెలిపిన సిపిఎం నాయకులు**



**మైలవరం:జూన్ 20 (వార్తప్రభ)**మా పిల్లలను మా ఊరి బడిలోనే కొనసాగించాలని కోరుతూ మండలంలోని కొత్తగూడెం గ్రామ శివారు లక్ష్మీ నరసాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం స్థానిక ఎంఇఒ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. వీరికి సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డి లు సంఘీభావం తెలిపారు. లక్ష్మీ నరసాపురంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 19 మంది విద్యార్థులు ఉన్నారనీ,ఈ పాఠశాలలో చదువుతున్న 3,4,5 తరగతి పిల్లలను మెర్జి పేరుతో రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎన్టీఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన మోడల్ పాఠశాలకు 13 మంది పిల్లలను తరలించారని తల్లిదండ్రులు వాపోయారు. దీంతో లక్ష్మీ నరసాపురం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గటంతో ఆ పాఠశాల మూతపడే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మా పిల్లలను ఐదో తరగతి వరకు మా ఊరి పాఠశాలలో ఉంచాలని కోరారు. సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ కొన్ని ప్రభుత్వ పాఠశాలల ను గత ప్రభుత్వం విలీనం చేయటంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని, దీంతో ఆ పాఠశాలలు మూతపడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయ నాయకుల జోక్యం తగదని , ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా రాణిస్తున్నారని పేర్కొన్నారు. లక్ష్మీ నరసాపురం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా వారి పిల్లలను తరలించటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. 13 మంది విద్యార్థులను ఆటోలో తీసుకువెళ్తున్నారని ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులన్నారు. మోడల్ పాఠశాల ఉన్న సమీపంలో ఇటీవల ఎక్కువగా యాక్సిడెంట్లు అవుతున్నాయని సుధాకర్ ఆరోపించారు. అనంతరం ఎం ఇ ఒ బాలు కి పాఠశాల పరిస్థితిని వివరించి వినత పత్రం అందజేశారు. బాలు ఇచ్చిన హామీ మేరకు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గర్నెపూడి అశోక్, ఎమ్మెస్ రావు, ఎం.వెంకటరామయ్య, ఆర్.రాంబాబు, జి గోపాల్ రావు, సిహెచ్ జమలయ్య, జె.వెంకటేశ్వరరావు, ఆర్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తారకనాథ్ కు నివాళులర్పించిన ఎస్బిఐ స్టాఫ్




**నందిగామ జూన్ 20 (వార్తా ప్రభ):**బి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ జనరల్ సెక్రెటరీగా దివంగత నేత కామ్రేడ్ వై తారకనాథ్ సేవలు మరువలేనివని విజయవాడ వెస్ట్ రీజినల్ సెక్రెటరీ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో తారకనాథ్ 21వ వర్ధంతిని పురస్కరించుకొని ఎస్బిఐ స్టాఫ్ రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ మెయిన్ బ్రాంచ్,టౌన్ బ్రాంచ్,ముప్పాళ్ళ బ్రాంచ్ మరియు కంచికచర్ల బజార్ బ్రాంచ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల పై అవగాహన



**కంకిపాడు జూన్ 20 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండల కేంద్రమైన కంకిపాడులో జిల్లా పరిషత్ పాఠశాల నందు శుక్రవారం కౌమారు బాలికలకు బాల్య వివాహ చట్టాలు మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐసీడీఎస్ సూపర్వైజర్ అన్నామని మాట్లాడుతూ బాల్య వివాహాలు వల్ల వచ్చే అనర్థాలు, యుక్త వయసులో జరిగే శారీరక మార్పులు, సోషల్ మీడియా లాంటి సామాజిక మాధ్యమాల ప్రలోభాలకు లోను కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం




**మచిలీపట్నం జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం రెవెన్యూ కల్యాణ మండపంలో ,విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఘనంగా మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా భారీ ఎత్తున వేడుకల తో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషం వ్యక్తం చేశారు. కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో అడుగులు వేస్తోంది అని ఏడాది పాలనలో సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వాన్ని ప్రజల ముందుకు తీసుకు వెళ్తున్నారు అన్నారు. తల్లికి వందనం పథకాన్ని అత్యంత పారదర్శకంగా, హామీ మేరకు ప్రతి బిడ్డకు అమలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి చెందిందన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టులో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నాం అని పార్టీ వర్గాల హామీ ఇచ్చాయి. రోడ్ల నిర్మాణంలో రికార్డులు సృష్టించాము అత్యంత ప్రతిష్టాత్మకంగా పోలవరం, అమరావతి, బనకచర్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయిరాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకు జగన్ కుట్రలు చేస్తున్నాడు. సంవత్సరం క్రితం జగన్ రెడ్డి బెట్టింగ్ మాఫియా వేధింపుల కారణంగా చనిపోయిన వారి పేరుతో ఇప్పుడు అరాచకం సృష్టిస్తున్నాడు అని 151 సీట్లు ఇచ్చినా పాలన చేయకుండా అరాచకాన్ని ప్రోత్సహించాడు అని అన్నారు. బూతులు తిట్టించి, పార్టీ కార్యాలయాలపై దాడులు చేసి రాష్ట్రంలో ప్రశాంతంగా బతికే పరిస్థితి లేకుండా చేసినందుకే 11 సీట్లకు పరిమితం అయ్యారు రాజకీయ లబ్దికోసం ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నాడు పరామర్శ కోసం వెళ్ళి ఇద్దరి ప్రాణాలు తీసిన అదుర్మార్గుడు జగన్ రెడ్డి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే జగన్ రెడ్డి.. పోలీసుల ఆంక్షలు ఎందుకు పాటించడం లేదు అని విమర్శించారు. ఇలాంటి క్రూరమైన వ్యక్తులకు రాజకీయ క్షేత్రంలో ఉండే అర్హత లేదని మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ , కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, డిఆర్ఓ చంద్రశేఖర రావు, ఆర్టీవో స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లిలో కళ్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్ శుభారంభం

**పాల్గొన్న బ్రాండ్ అంబాసిడర్ అక్కినేని నాగార్జున, నటి శ్రీలీల**




**పేట్ బషీరాబాద్ జూన్ 20 (వార్తాప్రభ)** : కొంపల్లి సుచిత్ర సర్కిల్ లో అంగరంగ వైభవంగా కళ్యాణ్ జువెలర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. కళ్యాణ్ జువెలర్స్ ప్రపంచ శ్రేణి వాతావరణంలో విలాసవంతమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ ప్రాంతంలోని కస్టమర్లకు మెగా-లాంచ్ ఆఫర్లను జ్యువెలరీ బ్రాండ్ ప్రకటించింది. భారతదేశంలోని అతిపెద్ద, అత్యంత విశ్వసనీయ ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన కళ్యాణ్ జ్యువెలర్స్ కొంపల్లి సమీపంలోని సుచిత్ర సర్కిల్ వద్ద నున్న సురభి రామ కాంప్లెక్స్‌లో తమ సరికొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. బ్రాండ్ అంబాసిడర్ అక్కినేని నాగార్జున, నటి శ్రీలీల ఈ షోరూమ్‌ను ప్రారంభించారు. కళ్యాణ్ జ్యువెలర్స్ యొక్క వివిధ కలెక్షన్ల నుండి విస్తృత శ్రేణి డిజైన్‌లను ఈ షోరూమ్ ప్రదర్శిస్తుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం చుట్టుపక్కల ప్రాంతాలలోని ఆభరణాల ప్రేమికులను అశేషంగా ఆకర్షించింది. అభిమానులు నటీనటులను చూడటానికి పెద్ద





సంఖ్యలో విచ్చేసారు. ఈ కార్యక్రమం పట్ల వారు చూపిన ఆసక్తి, నిరీక్షణను ఇది ప్రతిబింబించింది. కళ్యాణ్ జ్యువెలర్స్ బ్రాండ్ అంబాసిడర్ అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, "కళ్యాణ్ జ్యువెలర్స్ తో తనకున్న దీర్ఘకాల అనుబంధం పట్ల తాను చాలా సంతోషంగా ఉన్నానని. 'నమ్మకమే జీవితం ' అనే కంపెనీ సిద్ధాంతం పట్ల వారి నిబద్ధత పరిశ్రమలో వారిని ప్రత్యేకంగా నిలబెట్టిందని. సేవా నైపుణ్యం, కస్టమర్ కేంద్రీకృతత పట్ల కంపెనీ యొక్క అచంచలమైన అంకితభావం కళ్యాణ్ జ్యువెలర్స్‌ను దాని సహచర సంస్థల నడుమ భిన్నంగా నిలిపిందని తెలిపారు. ఈ రోజు మీ అందరినీ కలిసే అవకాశం లభించినందుకు చాలా సంతోషంగా ఉన్నానని, బ్రాండ్ తమ తదుపరి ఉత్తేజకరమైన వృద్ధి దశను ప్రారంభిస్తోన్న వేళ మీ నిరంతర మద్దతు కోసం ఎదురు చూస్తున్నాను" అని అన్నారు. హాజరైన జన సందోహాన్ని ఉద్దేశించి నటి శ్రీలీల మాట్లాడుతూ, "ఈ కొత్త కళ్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొనటం పట్ల తాను చాలా సంతోషంగా ఉన్నానని. విశ్వసనీయత, నిజాయితీ, కస్టమర్ల పట్ల అంకితభావానికి పేరుగాంచిన బ్రాండ్ కు సంబంధించి ఇంతటి చిరస్మరణీయమైన సందర్భం కోసం ఇక్కడకు రావడం ఒక గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. కళ్యాణ్ జ్యువెలర్స్ తమ అద్భుతమైన ఆభరణాల కలెక్షన్ తో స్థానిక ఆభరణాల ప్రియుల హృదయాలను గెలుచుకుంటుందనడంలో తనకు ఎటువంటి సందేహం లేదు" అని అన్నారు. కొత్త షోరూమ్ ప్రారంభం గురించి కళ్యాణ్ జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ కళ్యాణరామన్ మాట్లాడుతూ, "ఒక కంపెనీగా, తాము గణనీయమైన మైలురాళ్లను చేరుకున్నామని. కస్టమర్ షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి అవసరమైన సమగ్ర వ్యవస్థను నిర్మించడంలో గణనీయమైన పురోగతి సాధించామని. గత కొద్ది సంవత్సరాలుగా, తాము ఈ ప్రాంతంలో తమ కార్యకలాపాలను వ్యూహాత్మకంగా విస్తరించామని. కొంపల్లిలోని ఈ కొత్త షోరూమ్ తమ మార్కెట్ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తుందని, అదే సమయంలో తమ విలువైన కస్టమర్లకు ఎక్కువ సౌలభ్యం , అవకాశాలను అందిస్తుందని తాము విశ్వసిస్తున్నాము" అని అన్నారు. ఈ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని, కళ్యాణ్ జ్యువెలర్స్ విభిన్నమైన రీతిలో ఉత్తేజకరమైన ఆఫర్లను ప్రకటించింది, దీని ద్వారా ఆభరణాల ప్రేమికులు తమ ఆభరణాల కొనుగోళ్లపై గణనీయమైన పొదుపును పొందే అవకాశం లభిస్తుంది. వినియోగదారులు అన్ని ఉత్పత్తుల మేకింగ్ ఛార్జీలపై ఫ్లాట్ 50 శాతం తగ్గింపును పొందగలరు. దీనితో పాటు, కళ్యాణ్ స్పెషల్ గోల్డ్ బోర్డ్ రేటు – మార్కెట్లో అత్యల్పమైనది, కంపెనీకి చెందిన అన్ని షోరూమ్‌లలో ప్రామాణికమైనది – కూడా వర్తిస్తుంది. ఆభరణాల ప్రేమికులు కళ్యాణ్ జ్యువెలర్స్ యొక్క 4-లెవల్ అష్యూరెన్స్ సర్టిఫికేట్‌ను కూడా అందుకుంటారు, ఇది స్వచ్ఛత, జీవితకాలపు ఆభరణాల ఉచిత నిర్వహణ, వివరణాత్మక ఉత్పత్తి సమాచారం, పారదర్శక మార్పిడి , బై-బ్యాక్ విధానాలకు హామీ ఇస్తుంది. ఈ ధృవీకరణ, తమ కస్టమర్లకు అత్యుత్తమమైన వాటిని అందించడంలో బ్రాండ్ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ షోరూమ్‌లో కళ్యాణ్ యొక్క ప్రసిద్ధ హౌస్ బ్రాండ్‌లు లభిస్తాయి, వాటిలో ముహూరత్ (వెడ్డింగ్ జ్యువెలరీ లైన్), ముద్ర (హ్యాండ్‌క్రాఫ్టెడ్ యాంటిక్ జ్యువెలరీ), నిమా (టెంపుల్ జ్యువెలరీ), గ్లో (డ్యాన్సింగ్ వజ్రాలు), జియా (సాలిటైర్ తరహా వజ్రాల ఆభరణాలు), అనోఖి (అన్‌కట్ వజ్రాలు), అపూర్వ (ప్రత్యేక సందర్భాలలో వజ్రాలు), అంతర (వివాహ వజ్రాలు), హేరా (డైలీ వేర్ వజ్రాలు), రంగ్ (విలువైన స్టోన్స్ జ్యువెలరీ), ఇటీవల ప్రారంభించబడిన లీల (రంగు రాళ్ళు వజ్రాల ఆభరణాలు) ఉన్నాయి. బ్రాండ్, దాని కలెక్షన్ లు ఆఫర్‌ల గురించి మరింత సమాచారం కోసం, https://www.kalyanjewellers.net/ ని సందర్శించండని వారు తెలిపారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 33 మంది వ్యక్తులకు జరిమానా విధించిన న్యాయస్థానం

**విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 33 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను ఆరవ ఆడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా.. న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 33 మందిలో 14 మందికి ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున రూ.2,10,000/- , మిగిలిన 19 మందికి ఒక్కొక్కరికిరూ.10,000/- చొప్పున రూ.1,90,000/- మొత్తం 33 మందికి రూ.4,00,000/- జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. తెలియజేశారు.

# రెవెన్యూ భవన్ లో ఘనంగా డిప్యూటీ తహశీల్దార్ పొన్నూరు విజయలక్ష్మి పుట్టినరోజు వేడుకలు



**విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పొన్నూరు విజయలక్ష్మి పుట్టినరోజు వేడుకలు నగరం నడిబొడ్డున ఉన్న రెవెన్యూ భవన్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆమెకు సన్నిహితులు, సహచర సిబ్బంది పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలావుండగా""రెవెన్యూ డే" , విజయవాడ పశ్చిమ డిప్యూటీ తహసీల్దార్ (ఆర్. ఎస్ ) పొన్నూరు విజయలక్ష్మి పుట్టినరోజు ఒకే రోజు (శుక్రవారం) కావదాన్ని పురస్కరిచుకొని రెవెన్యూ భవన్ గాంధీ నగర్ లో ఏ.పీ..ఆర్.ఎస్.ఎ.ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ బొప్పరాజు వెంకటేశ్వర్లు సమక్షంలో కేక్ కట్ చేయించి డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి ని ఆశీర్వదించారు. యాదృచ్ఛికంగా తన పుట్టినరోజు, రెవెన్యూ డే..ఒకేరోజు కావడం తనకు రెవెన్యూ భవన్ లో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరపడం తన అదృష్టమని తనకు ఈ రోజు జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకాలను అందించిన రెవెన్యూ శాఖ అధికారులకు, అసోసియేషన్ నాయకులకు,సహచర సిబ్బందికి జీవితాంతం రుణ పడి ఉంటానని డిప్యూటీ తహశీల్దార్ పొన్నూరు విజయలక్ష్మి అన్నారు.

# నేడు పవిత్ర సంగమం వద్ద సామూహిక యోగా

**ఇబ్రహీంపట్నం, జూన్ 20(వార్తా ప్రభ ప్రతినిధి):**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న యోగాంధ్ర 2025 కార్యక్రమాలలో నేడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా కొండపల్లి పురపాలక సంఘ పరిధిలో పవిత్ర సంగమం ఘాట్ వద్ద ఉదయం 6.00 గంటలకు సామూహిక యోగా కార్యక్రమం జరుగును. కావున ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులు అందరూ పాల్గొని జయప్రదం చేయవలసినదిగా మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన కోరారు.

# ఇబ్రహీంపట్నం బ్లాక్ ను సందర్శించిన నీతి ఆయోగ్ బృందం




**ఇబ్రహీంపట్నం, జూన్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం బ్లాక్ లో ఆర్థిక చేరిక విజయవంతంగా అమలవుతుందని ఎంపీడీవో సునీత శర్మ తెలిపారు. ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ (ఏబీపీ)లో భాగంగా నీతి ఆయోగ్ బృందం శుక్రవారం ఇబ్రహీంపట్నం బ్లాక్ ను సందర్శించింది. బ్లాక్ లో ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్ (ఆర్థిక చేరుదల) అమలు స్థితిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బ్యాంకింగ్ సేవలు గ్రామస్థులకు మరింత చేరువవుతున్నాయని చెప్పారు. ఏబీపీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ బ్లాక్ లో ఆర్థిక చేరుదలపై తీసుకుంటున్న చర్యలు, వాటి ఫలితాలపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. ముఖ్యంగా డిజిటల్ లావాదేవీలు, బ్యాంకు ఖాతాల యాక్టివేషన్, సామాజిక భద్రత పథకాలు, ఐపీపీబీ సేవల వినియోగం అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సేవలు వినియోగాన్ని విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై నీతి ఆయోగ్ మరింత దృష్టి సారించిందని చెప్పారు. ఇలాంటి సమీక్షలు బ్లాక్ స్థాయిలో ప్రగతిని వేగవంతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. సమావేశంలో గుంటుపల్లి సర్పంచ్ భూక్యా కవిత, డిప్యూటీ ఎంపీడీవో మనోజ్, ఏపీఎం శోభన్ బాబు, వెలుగు సిబ్బంది, మైక్రోసేవ ఎస్ఎఫ్ఐసీ రాష్ట్ర ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్ కోఆర్డినేటర్, ఐడీసీజీ బృంద సభ్యులు పాల్గొన్నారు.

# జగన్మాతకి బంగారు హారం కానుకగా అందజేత





**విజయవాడ పశ్చిమ జూన్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శుక్రవారం ఓ కుటుంబం జగన్మాతకు బంగారు హారం సమర్పించారు. ఇంద్రకీలాద్రి పై కొలువైన జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ వారికి శుక్రవారం సాయంత్రం బంగారు హారం సమర్పించారు. విజయవాడ, విద్యాధరపురంకు చెందిన ఎ. శ్రీనివాసరావు కుటుంబంతో విచ్చేసి 105 గ్రాముల బరువు గల బంగారు హారం సమర్పించారు. భక్తుని కుటుంభానికి అమ్మవారి దర్శనం,వేద ఆశీర్వచనం అయిన అనంతరం ఆలయకార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ ప్రసాదం అందజేశారు.

# రెవెన్యూ వ్యవస్థ ప్రభుత్వానికి వెన్నుముఖ లాంటిదని..

● రెవెన్యూ వ్యవస్థలో ప్రతి ఉద్యోగిది కీలక పాత్ర.. ● ప్రారదర్శకమైన సేవలతో ప్రభుత్వ ప్రతిష్టను మరింత పెంచుద్దాం.. ● సీసీఎల్ఎ స్పెషల్ సిఎస్ జి. జయలక్ష్మీ.




**విజయవాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** పరిపాలనలో ప్రాచీన కాలం నుండి ప్రజలకు సేవలందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న రెవెన్యూ వ్యవస్థ ప్రభుత్వానికి వెన్నుముఖ లాంటిదని, రెవెన్యూ శాఖలలో పని చేసే ప్రతి ఉద్యోగి కీలకమని ప్రజలకు పారదర్శకమైన సేవలందించి ప్రభుత్వ ప్రతిష్టను మరింత ఇనుమడిరప చేసేందుకు కృషి చేద్దామని సీసీఎల్ఎ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. జయలక్ష్మీ అన్నారు. రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకలకు సీసీఎల్ఎ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. జయలక్ష్మీ ముఖ్య అతిధిగా హాజరై రెవెన్యూ అధికారులు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జయలక్ష్మీ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ పాలకులు 1786, జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిని పురస్కరించుకుని ప్రతి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం జూన్ 20వ తేదీన రెవెన్యూ డేను జరుపుకోవడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ పరిపాలనలో రెవెన్యూ శాఖది ప్రముఖ పాత్ర అని అన్ని శాఖలకు రెవెన్యూ శాఖ అనుసందానమై ఉంటుందన్నారు. ప్రభుత్వ శాఖలకు రెవెన్యూ శాఖ తల్లిలాంటిదని అనేక శాఖలలో రెవెన్యూ సిబ్బంది సేవలు అందిస్తారన్నారు. పాదర్శకమైన రెవెన్యూ సేవలు అందించిన్నప్పుడే ప్రజలు ప్రభుత్వ విధానాలపై సంతృప్తి చెందగలుగుతారన్నారు. రెవెన్యూ శాఖలో పనిచేయడం ప్రతి ఒక్కరూ గర్వపడాల్సిన విషయమన్నారు. భూములకు సంబంధించిన విషయాలపైనే కాకుండా ప్రజల జీవితానికి సంబంధించి ప్రతి అంశం రెవెన్యూ శాఖతో ముడిపడి ఉంటుందన్నారు. రెవెన్యూ శాఖలో వస్తున్న మార్పులను ఆకలింపు చేసుకొని ఆధునిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు సమర్ధవంతమైన సేవలను ప్రజలు అందజేసిన్నప్పుడే మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఎంత నేర్చుకున్నప్పటికి రెవెన్యూ పరమైన అంశాలలో నిరంతరం తెలుసుకోవల్సిన అంశాలు ఎన్నో ఉంటాయన్నారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా రెవెన్యూ అంశాలపై బృందచచ్చలతో కొత్త విషయాలను ప్రతి ఉద్యోగి తెలుసుకోవాలన్నారు. ఎన్నికలు, ప్రకృతి వైపరీత్యాలు వంటి కీలక సమయాలలో రెవెన్యూ శాఖ ముఖ్య భూమికను పోషిస్తుందన్నారు. ప్రజలతో నిత్యం సత్స్ సంబంధాలతో సేహ్నపూర్వకమైన వాతావరణంలో సేవలందించి రెవెన్యూ కార్యాలయాలపై ప్రజలలో మంచి భావన కలిగించేందుకు అధికారులు, సిబ్బంది పని చేసి శాఖ ప్రతిష్టను మరింత ఇనుమడిరప చేయడానికి కృషి చేయాలని జయలక్ష్మీ సూచించారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ జూన్ 20వ తేదీన రెవెన్యూ డే వేడుకలను నిర్వహించుకోవడం అనందాయకమన్నారు. పరిష్కారం కాని ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. రెవెన్యూ వ్యవస్థ ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను 99 శాతం పైగా పరిష్కరిస్తున్నామని నూరు శాతం పరిష్కరించి శాఖకు గుర్తింపు తీసుకురావాలన్నారు. ఎప్పటికప్పుడు వస్తున్న ఆధునికతపై ఉద్యోగులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ), అన్‌లైన్, చాట్ జిపిటి, వంటి టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. ఒత్తిడిని దూరం చేసుకునేలా ప్రతీ రోజు రెవెన్యూ ఉద్యోగి యోగాకు కొంత సమయం కేటాయించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖలలో ఉద్యోగం చేయడం ఎంతో గర్వంగా భావిస్తున్నామన్నారు. ప్రతీ ఏడాది జూన్ 20వ తేదీన రెవెన్యూ డే వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం ఉద్యోగుల గౌరవాన్ని మరింత పెంచుతుందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి రెవెన్యూ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు నిధులను కేటాయించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రెవెన్యూ ఉద్యోగులలో తాము నిరంతర సేవలు అందిస్తున్నామనే భావన ఉన్నప్పటికి అదేవిధంగా ఉన్నతాధికారులు కూడా భాధ్యతల నిర్వహణలో నిరంతరం శ్రమిస్తున్న తీరును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పరంగా ఎప్పటికప్పుడు రెవెన్యూ శాఖకు పెండిరగ్ లేకుండా నిధులను కేటాయిస్తున్నారన్నారు. ముఖ్యంగా ఎన్నికల నిర్వహణ వ్యయాలు, బిఎల్‌వోలకు చెల్లింపులకు నిధులను విడుదల చేశారని గుర్తు చేశారు. ప్రజలకు పారదర్శక, వేగవంతమైన సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేందుకు రెవెన్యూ ఉద్యోగులు ఎల్లప్పడు సిద్దంగా ఉంటారన్నారు. రెవెన్యూ వేడుకల సందర్బంగా రెవెన్యూ రికార్డులు, సర్వే పరికరాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. వివిధ పాఠశాల విధ్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆహుతలను అలరించాయి. రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలు అందించి పదవీ విరమణ చేసిన పలువురు ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, డిఆర్‌వో ఎం. లక్ష్మీ నరసింహం, ఆర్‌డివోలు కె. చైతన్య, కె. మాధవి, కె. బాలకృష్ణ, ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామిశెట్టి వెంకట రాజేష్, కోశాధికారి సిహెచ్ నరసింహ, సంఘ ప్రతి నిధులు రెవెన్యూ అధికారులు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## సుపరిపాలన, సామాజిక ఉన్నతే లక్ష్యంగా ప్రధాని మోదీ 11 ఏళ్లు పాలన..

● భాజపా కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో గుడివాడలో మొదలైన విజయ సంకల్పయాత్ర..



**గుడివాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో భారతీయ జనతా పార్టీ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో విజయ సంకల్పయాత్రని మచిలీపట్నం పార్లమెంటు కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) శుక్రవారం ఉదయం ప్రారంభించారు. స్థానిక ఏలూరు రోడ్డులో స్ట్రీట్ కార్నర్ సమావేశంలో పాల్గొన్న గాంధీ మాట్లాడుతూ గత పదకొండు సంవత్సరాలుగా దిగ్విజయంగా పరిపాలన చేస్తున్నటువంటి నరేంద్ర మోడీ మన దేశాన్ని ప్రధాని అవ్వడం మన అందరి అదృష్టమనే అలాంటి మహనీయుడు వల్ల ఈరోజు ప్రపంచంలో అభివృద్ధి పథంలో నాలుగో స్థానంలో ఉన్నామని మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ దేశంలోని 20 రాష్ట్రాలు అధికారం చేజిక్కించుకుందని మన ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యంగా ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టుని పూర్తిగా కేంద్రం బరాయిస్తూ నిర్మిస్తుందని మన రాజధాని అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేయించిందని అమృత పథకం కింద గుడివాడలో పెద్ద ఎత్తున నిధులు సమకూర్చిందని అన్నారు. ఈ విజయసంకల్పయాత్ర కృష్ణా జిల్లా వ్యాప్తంగా నెలరోజులపాటు జరుగుతుందని ప్రతి గ్రామానికి వెళ్లి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని వారి పటిమని ప్రజలకు తెలియజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఒకటో పట్టణ అధ్యక్షులు కోనేటి వెంకటేష్, రెండో పట్టణ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ, మాకాని జనార్దన్, ఆంజనేయులు, వంశీ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మండలి వెంకట్రామ్ జన్మదిన వేడుకలు



**కోడూరు,జూన్ 20 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని లింగారెడ్డిపాలెం గ్రామపంచాయతీ శివారు జరుగువానిపాలెం గ్రామంలో అవనిగడ్డ నియోజకవర్గం శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు వెంకట్రామ్ (రాజబాబు) జన్మదిన వేడుకలను జనసేన పార్టీ నాయకులు జరుగు పోతురాజు, జరుగు ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టపాసులు కాల్చి, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గూడూరులో రెవెన్యూ దినోత్సవం



**పెడన,జూన్ 20 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు లో శుక్రవారం నాడు రెవెన్యూ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు తహశీల్దారు డి రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించగా గూడూరు డీసీ చైర్మన్ పోతన స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమము లో రెవెన్యూ వ్యవస్థ స్థాపించిన నాటి నుండి ఇప్పటి వరకు సంస్కరణలకు సంబందించిన విషయములు ప్రస్తావించడం జరిగినది. గూడూరు మండల పరిధిలో పనిచేయుచున్న రెవెన్యూ ఉద్యోగులలో ఉత్తమ సేవ కనబరించిన వీఆర్వో అంకాలు దఫేదార్ శ్రీనివాసరావు వీఆర్ఏ వెంకటేశ్వరరావుకు ప్రసంశా పత్రములు మెమంటోలు అందజేశారు. అలాగే రెవెన్యూ వ్యవస్థలో పనిచేసి ఈ సంవత్సరం రిటైర్డ్ అయిన ఉద్యోగి అటెండర్ నాగభూషణం ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కేవీ రామకృష్ణ, అగ్రికల్చర్ ఏవో శివరామకృష్ణ డిప్యూటీ తాసిల్దార్ కే సాయి ఆర్ ఐ ఝాన్సీ కూటమి నాయకులు కోలపల్లి రజిని పోతన రామోజీ కొఠారి మురళీధర్ రావు కట్టా మునేశ్వర్ రావు గోపి నాగబాబు ఎన్ ఏ బేగ్ బత్తిన వీర బాబు పోతుల రాము బాసంశెట్టి శ్రీను సుంకర మణికంఠ మండల వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేత్ర దానము చేయండి.. వెలుగు నివ్వండి..

**-కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్**



**గుడివాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** శుక్రవారం కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య గుడివాడ వారీ ఆధ్వర్యంలో విజయవాడ కేదారేశ్వరపేట నేత్రదానం చేయించినాము. వివరాలు గుడివాడ స్పందన ఆర్టు కల్చరల్ అసోసియేషన్ సెక్రటరీ నరహరిశెట్టి ప్రసాదు మామగారు యరబర్ల కృష్ణమూర్తి (వయసు 84 సంవత్సరాలు) గుండెపోటు వల్ల 20 రోజులునుండి ఆంధ్ర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు రాత్రి 11 గంటలకు చనిపోయినారు. ఉదయము ప్రసాద్ ఫోన్ చేసి ఆ మామగారు చనిపోయారు అని చెప్పినారు సంతాపం తెలియపరస్తూ.. నేత్రదానం చేయించుదామని చెప్పగా కుటుంబ సభ్యులకు మాట్లాడి వెంటనే అంగీకారం తెలిపారు. విజయవాడ ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ వారికి తెలియపరచగా టెక్నిషియన్స్ సాయి వెళ్లి రెండు నేత్రాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నేత్ర దానము చేయండి అందులుకి వెలుగు నివ్వండి అపోహలు వద్దు రెండు నేత్రాలు నలుగురికి చూపు వస్తుందన్నారు. కావున నేత్రదానము చేయించాలినే వారు సెల్ నెంబర్ 93 46 33 4954కు తెలియజేయాలనీ కోరారు.

## అడబాలకు అభినందనలు తెలియజేసిన సజ్జల..

● వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుడివాడ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు అడబాల అప్పారావు



**గుడివాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డిని వైఎస్ఆర్సిపి గుడివాడ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు అడబాల అప్పారావు కేంద్ర పార్టీ కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సజ్జల గుడివాడలో మాజీ మంత్రి కొడాలి నాని నాయకత్వంలో పార్టీ బలోపేతం చేసే విధంగా అడబాల కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అడబాల మాట్లాడుతూ మాజీ మంత్రి కొడాలి నాని నాయకత్వంలో వైసిపి నేతగా ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూనే, లయన్స్ క్లబ్ లాంటి సేవా సంస్థల్లో చురుగ్గా పాల్గొని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానన్నారు. అందరం కలిసి కొడాలి నాని నాయకత్వంలో ముందుకు సాగుతామని గుడివాడలో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అడబాల పేర్కొన్నారు.

## అభిమానుల ఆధ్వర్యాన కఠారి పుట్టినరోజు వేడుకలు




**గుడివాడ,జూన్ 20 (వారాప్రభ) :** సీనియర్ రాజకీయ వేత్త, మాజీ మంత్రివర్యులు కఠారి ఈశ్వరకుమార్ పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం అభిమానులు, కఠారి యువసేన మరియు యాదవ సంఘం ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. స్థానిక వృద్ధా శ్రమంలో కేక్‌ను కట్ చేసి అనంతరం వృద్ధులకు నూతన వస్త్రాలను పంపిణి చేసారు. ఈ సందర్భంగా కఠారి సన్నిహితులు డొక్కు రాంబాబు, మెరుగుమాల కాళీ, తోట నాగరాజు, కందుల నాగరాజు మరియు లోయ రాజేష్ లు మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకపోయిన పేద ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి అడుగు వేసే వ్యక్తి కఠారి ఈశ్వరకుమారేనని అన్నారు. ఈశ్వర్‌కుమార్ తండ్రి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కీ॥శే॥ కఠారి సత్యనారాయణ (ఉక్కు కఠారి) స్ఫూర్తితో సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉన్న పోరాట యోధుడు, పేద ప్రజల గుండె చప్పుడు ఈశ్వర్‌కుమార్ ఒక్కరేనన్నారు. ఆయన పదికాలాలు పరిపూర్ణ ఆయు రారోగ్యాలతో నిరుపేదలకు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కఠారి అభిమానులు, కఠారి యువసేన సభ్యులు ఎక్స్ కౌన్సిలర్ మల్లి పూడి శ్రీనివాసచక్రవర్తి, గోకరకొండ బలరాం, రావులకొల్ల మల్లేశ్వరరా వు, నైనాల రాజేష్, క్రాంతి శ్రీనివాస్, కొయిలాపు రాము, భట్రాజు బ్రదర్స్, జూనియర్ జమదగ్ని, ఇంటూరి గజేంద్ర, నాలి భవానీ, రూపచంద్ జైన్, హేమంత్‌కుమార్ అల్లూరి తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ డ్రగ్ ఇన్స్పెక్టర్‌గా జయలక్ష్మి..



**గుడివాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** గుడివాడ డ్రగ్ ఇన్స్పెక్టర్‌గా ఎం. జయలక్ష్మి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కొవ్వూరు నుండి బదిలీపై జయలక్ష్మి గుడివాడ వచ్చారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు నాణ్యమైన ఔషధాలు అందేలా కృషి చేస్తారని ఈ సందర్భంగా నూతన డ్రగ్ ఇన్స్పెక్టర్ జయలక్ష్మి అన్నారు.

## ఎయిమ్స్ భోజనశాల లో తాగునీటి కష్టాలు

● టేబుల్స్ పై కనిపించని జగ్గులు, గ్లాసులు ● ఓ మూలన ఫ్రిజ్ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్న భోజనశాల నిర్వాహకులు తాగునీరు కావాలంటే ఫ్రిజ్ వద్దకు వెళ్లండి...లేకుంటే వాటర్ బాటిల్స్ కొనుక్కోండంటూ నిర్వాహకుల నిర్లక్ష్య సమాధానం ● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రోగులు,వారి సహాయకులు

● టేబుల్స్ పై జగ్గులు, గ్లాసులతో తాగునీరు ఏర్పాటు చేయాలని కోరుతున్న రోగులు



**మంగళగిరి,జూన్ 20 (వార్తాప్రభ) :** మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రి భోజనశాల నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా రోగులు, వారి సహాయకులు తాగునీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. అదేమని నిర్వాహకులను అడిగితే.... నీళ్లు కావాలంటే మీ వద్ద బాటిల్ ఉంటే పక్కనే ఉన్న ఫ్రిజ్ వద్దకు వెళ్లి పట్టుకోండి...లేకుంటే కొత్త బాటిల్ కొనుక్కోండంటూ ఉచిత సలహాలు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు. అప్పటికే టిఫిన్ చేస్తున్న రోగులు తమ చేతిలో వాటర్ బాటిల్ లేకపోవడంతో గొంతు పట్టుకుని ఫ్రిజ్ వద్దకు వెళ్లి దాహార్తిని తీర్చుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. రోగులు టిఫిన్, భోజనం చేసేందుకు వీలుగా టేబుల్స్, కుర్చీలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు తాగునీటి కోసం మాత్రం టేబుళ్లపై జగ్గులు, గ్లాసులు ఏర్పాటు చేయకుండా భోజనశాలలో ఓ పక్కన ఫ్రిజ్ ఏర్పాటు చేసి అక్కడకు వెళ్లి తాగునీరు పట్టుకోవాలని, లేకుంటే కొత్త వాటర్ బాటిల్ కొనుక్కోండంటూ ఉచిత సలహాలు ఇస్తున్నారు. కొందరు రోగులు వారి వెంట తెచ్చుకున్న వాటర్ బాటిల్ తో ఫ్రిజ్ వద్దకు వెళ్లి నీళ్లు పట్టుకుని తాగుతుండగా మరి కొందరు తమ వద్ద బాటిళ్లు లేని కారణంగా చేసేది లేక కొత్త వాటర్ బాటిళ్లు కొనుక్కొని మరీ గొంతు తడుపుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా భోజనశాల లో టేబుల్స్ పై జగ్గులు, గ్లాసులు ఏర్పాటు చేసి తాగునీరు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని పలువురు రోగులు, వారి సహాయకులు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామివారి ఆలయ 14వ వార్షికోత్సవం

● ఆలయ నిర్వాహకులచే వైభవపేతముగా లక్ష్మీగణపతి హెూమం.. తీర్థ, అన్నప్రసాదాలను స్వీకరించిన 2వేల మంది భక్తులు..




**కైకలూరు,జూన్ 20 (వార్తాప్రభ) :** స్థానిక భవానమ్మ చెరువు పక్కన, మణికంఠపురంలో కొలువై ఉన్న శ్రీ హరిహరసుతుడైన అయ్యప్ప స్వామి వారి ఆలయ 14వ వార్షికోత్సవం ఆలయ నిర్వాహకుడు, గురుస్వామి గోపిస్వామి పర్యవేక్షణలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఉదయం స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిం చారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, లక్ష్మీగణపతి అవాహన, మం డప ఆవాహనపూజ, పంచామృత అభిషేకాలు, వస్త్ర, పుష్పాలంకరణ తదితర పూజాదిక్రతువులు ఘనంగా నిర్వహించారు. అనంతరం లక్ష్మీగణపతి హెూమం వైభవంగా జరిగింది. తొలుత ఆలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ వినాయక, సుబ్రహ్మణ్యేశ్వర, మాలికాపురి మాత, పంచముఖ ఆంజనేయ స్వామివార్లకు అర్చకస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీగణపతి హెూమంలో ఆలయ నిర్వాహకులు, గురుస్వామి గోపిస్వామి -నాగశిరోమణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనివాసులు శ్రీనివాస్ బ్రహ్మత్వంలో వేంద్రమంత్రోచ్చారణలతో, భక్తుల జయజయధ్వానాలతో పూజలు.. యజ్ఞయాగాది క్రతువులు శోభాయమానంగా జరిగాయి. ఈ సందర్భంగా గోపీస్వామి మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. మధ్యాహ్నం కైకలూరుకు చెందిన పునుకొల్లు వెంకటరమణ కుమార్తె హర్షిణి పేరున భక్తులకు అన్నదానం చేశారు. అన్నదానంలో సుమారు 2వేల మంది వరకు భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ, అన్నప్రసాదాలను స్వీకరించారు.

## గుడివాడ పరిధిలో కొనసాగుతున్న "కిషోరి వికాసం"




**గుడివాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** ఐసిడిఎస్ గుడివాడ ప్రాజెక్టు గుడివాడ -2 పరిధి లోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో కిషోరి వికాసం కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సి.డి.పి.ఓ విజయ ఫ్లోరెన్స్, సూపర్ వైజర్ కె. నాగజ్యోతి లు ముఖ్య అతిధులుగా వచ్చారు. ఈ సందర్భంగా విజయ ఫ్లోరెన్స్ మాట్లాడుతూ బాల్య వివాహాలు గురించి వాటి వల్ల కల్గిగే ఇబ్బందులు గురించి పిల్లలకు వివరించడం జరిగింది. 18 సం॥లు నిండకుండ ఆడపిల్లలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరం అని దానికి ఎవరైన పాల్గొంటేనే చైల్డ్ హేల్ప్ లైన్‌కి చెప్పమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ, టీచర్స్, హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ రూరల్‌లో.. :** గుడివాడ రూరల్ లోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో శుక్రవారం బాల్య వివాహాల వలన కలిగే నష్టాల గురించి సూపర్‌వైజర్ ఏడీ నసీరున్నీసా మాట్లాడుతూ 18 సం॥లలోపు జరిగే వివాహాలను బాల్యవివాహాలు అంటారని ఆడపిల్లలకి 18 సం॥లు నిండాలని మగపిల్లలకి 21 సం॥లు నిండాలని వివరించారు. బాల్యవివాహాలు జరగడానికి కారణాలు పేదరికం, సంప్రదాయాలు, విద్యలేకపోవడం, సామూహిక పరిస్థితులు వలన బాల్యవివాహాలు జరుగుతాయనీ అలా జరుగునప్పుడు 1098కి కాల్ చెయ్యాలనీ కిశోరబాలికలకు వివరించారు. ఇందులో అంగన్ వాడీ కార్యకర్తలు రంగమ్మ, సువర్చల, మృణాళిని తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దండమూడి దంపతులకు వివాహా అభినందనలు..



**గుడివాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** జూన్ 20వ తారీఖున మన సీనియర్ వాకర్ దండమూడి సీతారామస్వామి గారి 53వ పెళ్లి రోజు సందర్భంగా వారి ఇంటికి వెళ్లి దంపతులిద్దరిని శాలువాలు బొకేలు, స్వీట్స్, పళ్ళతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొగ్గవరపు తిరుపతయ్య, ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ, సెక్రటరీ లక్ష్మీనారాయణ రెడ్డి, చలివాది మోహన్ రావు, ఎస్. జగ్గారావు, జవ్వాజి గంగరాజు, రాధాకృష్ణమూర్తి, కసెట్టి ఉమామహేశ్వరరావు తదితరులు హాజరైనారు.

**విద్యార్థికి రు 1500/-విలువ గల నోటు పాఠ్య పుస్తకాలు వితరణ.. :** జూన్ 20వ తారీకు వద్దాది దుర్గాప్రసాద్ కుమారుడు వద్దాది జ్ఞానేశ్వర్ కు చాచా నెహ్రూ స్కూల్ పెద్దవీధిలో చదువుతున్న స్కూల్ విద్యార్థికి రు 1500/- లు విలువైన స్కూల్ నోట్ బుక్స్ పాఠ్యపుస్తకములు జామెంట్రీ బాక్స్ పెన్నులు, ప్యాడ్ చదువుకొనుటకు కావలసిన అన్ని సామాగ్రిని ఉచితంగా వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వి. సత్యనారాయణ అందచేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ లక్ష్మీనారాయణ రెడ్డి, చలువాదిమోహన్ రావు, వీరశేఖర్, కసెట్టి ఉమామహేశ్వరరావు, డి ఆర్ బి ప్రసాద్ దరిశిప్రసాద్ రావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ జాయింట్ సెక్రటరీ రంగ ప్రసాద్ ద్వారా ఇవ్వడం జరిగినది.

# యోగా భారతీయ వారసత్వ సంపదలో కలికితురాయి..

● యోగాసనాలు సంపూర్ణ ఆరోగ్యానికి దివ్య ఔషదం.. ● యోగాను ప్రపంచ దేశాల సైతం అనుకరిస్తున్నాయి.. ● వరల్డ్ రికార్డు యూనియన్ ప్రతినిధి (ఫ్రాన్స్)ఎలీసా రేనాల్డ్స్




**విజయవాడ,జూన్ 20 (వార్తాప్రభ) :** భారతీయ వారసత్వ సంపదలో కలికి తురాయి అయిన యోగాను ప్రపంచ దేశాలు అనుకరిస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడంతో యోగాకు అంతర్జాతీయ ఖ్యాతి లభించిందని, యోగాంధ్ర కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి యోగాను చేరువ చేయాలనే లక్ష్యంతో కృష్ణానదిలో 'యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ – ఫ్లోటింగ్ యోగా' ఈవెంట్ ను నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించడం అభినందనీయమని వరల్డ్ రికార్డు యూనియన్ ప్రతినిధి ఎలీసా రేనాల్డ్స్ అన్నారు. ఇటీవల కృష్ణా నదిలో నిర్వహించిన 'యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ – ఫ్లోటింగ్ యోగా' ఈవెంట్లో పడవలపై వేలాధిమంది యోగాసనాలు వేసి ప్రపంచ రికార్డు సాధించిన నేపథ్యంలో శుక్రవారం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్ లో వరల్డ్ రికార్డు యూనియన్ ప్రతినిధి ఫ్రాన్స్‌కు చెందన ఎలీసా రేనాల్డ్స్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశకు వరల్డ్ రికార్డు ధృవీకరణ పత్రాన్ని (సర్టిఫికెట్) అందజేశారు. ఈ సందర్భంగా ఎలీసా రేనాల్డ్స్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ దేశాలకు అందించిన విశిష్ట వరం యోగా అని అన్నారు. వసుద్కెక కుటుంబంలా... ప్రపంచ దేశాలకు చెందిన వారందరూ సంపూర్ణ ఆరోగ్యం, శాంతియుత జీవనాన్ని గడపాలన్న సదుద్దేశంతో ఎంతో చారిత్రాత్మక ప్రాచుర్యం కలిగిన గొప్ప యోగాను ప్రపంచ దేశాల ప్రజలందరూ ఆచరించేలా భారత ప్రభుత్వం గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. భారతదేశం అనేది శతాబ్దాల నుంచీ ఆధ్యాత్మికత, విజ్ఞానానికి మార్గదర్శకంగా నిలుస్తూ వస్తోంది. ముఖ్యంగా యోగా అనేది నేటి ప్రపంచంలో ఒక విశ్వవ్యాప్త ఆరోగ్య సాధనంగా ఎదిగింది. ఇది కేవలం శరీరాసనాల సమాహారమే కాక, మానసిక ప్రశాంతత, ఆత్మీయ అనుభూతికి మార్గం. భారతదేశం యోగాసనాల ద్వారా ప్రపంచానికి ఒక అమూల్యమైన బహుమతి ఇచ్చింది. ఇది నన్ను శారీరకంగా ఆరోగ్యవంతురాలిగా, మానసికంగా స్థిరురాలిగా మార్చింది. ప్రతి ఆసనం వెనుక ఒక ఆరోగ్య సూత్రం ఉంటుందన్నారు. ప్రతి శ్వాసలో శాంతి పొందడం, ఇదే నిజమైన మానవతా సంస్కృతిగా భావిస్తున్న భారతదేశం ప్రపంచ మానవాళి ఆరోగ్యం కోసం అందించిన మహా అద్భుతమే యోగ సాధన అని పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ యోగాను విశ్వవ్యాప్తం చేయాలన్న లక్ష్యానికి తోడు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో జీవించేందుకు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించి యోగాసనాలపై ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. యోగా ప్రజల జీవన విధానానికి బాటలు వేస్తుందని యోగాసనాలను దినచర్యలో ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు. యోగాని ప్రపంచ దేశాలు ఆచరించే విధంగా భారతదేశం చేస్తున్న కృషిని ఆమె కొనియాడారు. యోగా ప్రాముఖ్యతను చాటేలా అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించి, వరల్డ్ రికార్డును సాధించడం అభినందనీయమని, యోగా వంటి ఆరోగ్య విధానం బృహత్తర రికార్డులకే పరిమితం కాకూడదని, నిరంతరం అందరూ తప్పక ఆచరించాలని ఎలీసా రేనాల్డ్స్ సూచించారు. 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ..యోగా పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గత నెల రోజులుగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఎంతో శ్రమిస్తున్నారని, జిల్లావ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించి వేలాది మంది ప్రజలను యోగాలో భాగస్వామ్యం చేశారని చెప్పారు., "మూడు నెలల క్రితం ప్రధాని మోదీ అమరావతి రాజధాని పనుల పునః ప్రారంభానికి విచ్చేసినప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖలో ఈనెల 21వ తేదీన వరల్డ్ రికార్డ్ యోగా ఈవెంట్ ను నిర్వహిస్తామని ప్రస్తావించారు. దానిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అనే కార్యక్రమాలను ప్రభుత్వ నిర్వహిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ ఒక చేత్తో పరిపాలనను, మరొక చేతితో యోగా కార్యక్రమాలను అద్భుతంగా నిర్వహించి ఫ్లోటింగ్ యోగాలో వరల్డ్ రికార్డ్ సాధించారన్నారు. ఈ రికార్డ్ రేపు విశాఖపట్నంలో జరగబోయే మెగా ఈవెంట్ కు మొదటి మైలురాయి గా నిలుస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో జిల్లా మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నాట్లు అని లంకా దినకర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ మాట్లాడుతూ టీమ్ ఎన్‌టిఆర్ కృషి ప్రజలు స్వచ్ఛంద సంస్థలు ఉద్యోగులు అందరి సహకారంతోనే వరల్డ్ రికార్డు సాధించగలిగామన్నారు. ఎటువంటి ప్రతికూల పరిస్థితులున్నా, అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించగలమని, జిల్లా యంత్రాంగం నిరూపించిందని, ఈ ఈవెంట్ జరిగిన రోజు ప్రతికూల వాతావరణం ఉండటంతో కొంత వరకు కలవరం చెందామని అయినప్పటికీ అందరి సహకారం తో ఈ అద్భుతం సాధ్యమైందని ఆయన వివరించారు. ఈ అవార్డు సమిష్టి కృషి ఫలితమని యోగా కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి అవార్డు అంకితమన్నారు. ఇది ఒక ప్రారంభం మాత్రమేనని, ముందు, ముందు అందరి ప్రోత్సాహం, సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని కలెక్టర్ వివరించారు. అన్ని వర్గాల ప్రజలు ఈ యోగా మహోత్సవంలో పాలు పంచుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎన్టీఆర్ జిల్లా సర్వతోముఖాభివృద్ధి అంతా సలహాలు, సూచనలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, సబ్‌కలెక్టర్ కె. చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ సిఇవో డా. తరుణ్, ఏపి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా "చైతన్య మూర్తి" భువనమ్మ జన్మదిన వేడుకలు...

–టిడిపి అధికారి ప్రతినిధి పాతర్ల రమేష్...



**అమరావతి,జూన్ 20 (వార్తాప్రభ) :** ఎన్నో సంవత్సరాల నుండి ఎన్టీఆర్ టెస్ట్ ద్వారా వేల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతూ వారికి అండగా ఉంటూ తల్లి లాంటి ఆప్యాయతను చూపుతున్న మా నారా భువనమ్మ జన్మదినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికారి పాతర్లరమేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు, మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నారా భువనేశ్వరి గారి పుట్టినరోజు రోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీకి ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి అందరూ శుభాకాంక్షలు తెలుపుతున్నారని ఆయన తెలిపారు. మీరు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని పాతర్లరమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.





# యోగతో అద్వితీయ ఆరోగ్యం

● బీసీ నేత భేరి రామచంద్ర యాదవ్

**హైదరాబాద్,జూన్ 20 (వార్తాప్రభ) :** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ యోగ డే ఎల్బీనగర్ స్టేడియంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యోగా గురువులు మరియు పెద్ద ఎత్తున తరలి వెళ్లిన యోగా శిక్షకులు గుల్ మోర్ పార్క్ పతాంజలి ఉచిత యోగా గురువులు నూనె సురేందర్ గురూజీ గారెల వెంకటేష్ గురూజీ, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పాల్గొనడం జరిగింది .ఈ సందర్భం పురస్కరించుకొని భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతిరోజు ప్రతి ఒక్కరూ తప్పనిసరి యోగ తమ ఇంటిలో అయిన చేయాలి అని చెప్పారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. ఆరోగ్యం ఉంటే మనం సుఖంగా బ్రతుకుతాం. అందుకని ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. ప్రతిరోజు 24 గంటల లో ఒక గంట మన ఆరోగ్యం కోసం యోగాకు కేటాయించాలి అని తెలపడం జరిగింది. యువత ఫోన్లు మరియు మిగతా వ్యసనాలకు బానిసలు కాకుండ వ్యాయామము నడక యోగ వైపున దృష్టి మళించాలని అని పేర్కొన్నారు. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి అని అన్నారు జూన్ 21న ఉదయం 6 గంటల నుండి 7 గంటల 30 నిమిషాల వరకు ఇంటర్నేషనల్ యోగ డే గుల్మోర్ పార్క్ లో జరుగుతుంది కాబట్టి చుట్టుపక్కల ఉన్న ప్రాంత ప్రజలు నేతాజీ నగర్ గుల్మోర్ పార్క్ ప్రజలు ఆదర్శనగర్ ప్రజలు బాపూనగర్ ప్రజలు శేరిలింగంపల్లిలో ఉన్న వివిధ ప్రాంతాల ప్రజలందరూ , తప్పనిసరి పతాంజలి ఉచిత యోగ ఇంటర్నేషనల్ డే కార్యక్రమంలో పాల్గొని యోగా గురువులు చెప్పే ప్రతి విషయాన్ని విని మనము ఆచరించాలని మన ఆరోగ్యాలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు భేరి రామచందర్ యాదవ్. ఈ కార్యక్రమంలో యోగా గురువులు నూనె సురేందర్ గురూజీ గారెల వెంకటేష్ గురూజీ బిల్డర్ వెంకటేశ్వర్లు, సినిమా ప్రొడ్యూసర్ రాజేంద్రప్రసాద్, సాయినాథ్, నాగరాజు, బాలకృష్ణ రెడ్డి, కిమ్ చంద్ హరి ఓం, తివారి జి, గాయత్రి, విజయ, ఉదయ్ కుమారి, రమాదేవి, రాధ, పద్మ, రాధా రాణి రెడ్డి, మమత, అమృత, సాయి ప్రియ, గోపి, యువత ప్రసాద్, గణేష్, మరియు యోగా శిక్షకులు పెద్ద ఎత్తున తరలి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.





# ఘనంగా జరిగిన దాసాంజనేయ దేవాలయ స్థలపురాణ ఆవిష్కరణ కార్యక్రమం



**హనుమాన్ జంక్షన్,జూన్ 20 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ నూజివీడు రోడ్ లో దశాబ్దాల చరిత్ర కలిగిన నూజివీడు రైల్వే ఫ్లైఓవర్ వద్ద వేంచేసియున్న శ్రీ సీతారామ దాసాంజనేయ స్వామి వారి ఆలయ సన్నిధిలో శుక్రవారం ఉదయం దెందులూరు నియోజక వర్గశాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ ,జనసేన పార్టీ నాయకులు కొఠారు ఆది శేషు ,దెందులూరు మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ గారపాటి రామసీత ముఖ్య అతిథులుగా హాజరై దేవాలయ స్థలపురాణం ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపూరు గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చింతా జగ్గారావు ఉప్పలపాటి రామ్ ప్రసాద్ ,మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు మరడాని రవి, వడ్డి వాసవి, వేమూరి శ్రీనివాసరావు, గరికపాటి నాగేశ్వరరావు,మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి,శ్రీ స్వామి వారి భక్తులు, టీడీపీ మరియు జనసేన పార్టీ మండల నాయకలు, కార్యకర్తలు, జన సైనికులు ,వీర మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ శాశ్వత ధర్మకర్తలు అయిన పల్నాటి సత్యనారాయణ మరియు చోడే వెంకయ్య కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు.

# కొల్లు రవీంద్ర జన్మదినం సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం



**మచిలీపట్నం,జూన్ 20 (వార్తాప్రభ) :** మచిలీపట్టణం పరిధిలోని తాళ్లపాలెం పంచాయితీ లోని సత్రవపాలెం గ్రామంలో మంత్రివర్యులు, మచిలీపట్నం శాసన సభ్యులు కొల్లు రవీంద్ర పుట్టిన రోజు సందర్భంగా కొల్లు ఫౌండేషన్ అధ్వర్యం లో శంకర్ హాస్పిటల్ వారు ఉచిత కంటి– వైద్య శిబిరం నిర్వహించారు. సదరు వైద్యశిబిరం నందు కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోపు సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వర రావు , క్లస్టర్ ఇంచార్జి తలరి సోమశేఖర్ అధ్యక్షతన 150 మందికి ఉచితంగా కంటి పరీక్షా నిర్వహించారు. కొంత మందికి ఆపరేషన్ నిమిత్తం హాస్పిటల్ కి సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమం నందు తెలుగు యువత అధ్యక్షులు సలీం , అయ్యప్ప , చెక్క గోవిందరాజులు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# కలగర గ్రామంలో మట్టి తోలకాలు నిలుపుదల చేయాలి



**విస్సన్నపేట,జూన్ 20 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కలగర గ్రామపంచాయతీ పరిధిలో చంద్రమ్మ చెరువులో అనుమతులు లేని మట్టితోలకాలను నిలుపుదల చేయాలని ఎంపీడీవో చిన్న రాట్నాలుకు కూటమి పెద్దలు వినతిపత్రం ఇచ్చారు.

# విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



**తిరువూరు,జూన్ 20 (వార్తాప్రభ) :** విద్యార్థులందరూ ఉన్నత విద్యను అభ్యసించి తమ కుటుంబాలను ఆర్థికంగా బలపరుచుకొని తద్వారా దేశ అభివృద్ధికి దోహదపడాలని తిరువూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కె సూర్యతేజ అన్నారు మండల న్యాయ సేవ అధికారిక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించి ఉన్నారు. ప్రభుత్వం విద్యార్థులందరికీ ఉన్నత విద్యను అందించాలనే ఉద్దేశంతో పలు రకాల సంక్షేమ పథకాలను పేద విద్యార్థులకు అందిస్తుందని వాటిని విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ప్రతి విద్యార్థి ముందుగానే తన లక్ష్యాన్ని నిర్ణయించుకొని పట్టుదలతో విద్యను అభ్యసించాలని ఆయన విద్యార్థులకు హితవు పలికారు. దేశంలోనూ రాష్ట్రంలోనూ ఉన్నత చదువులను చదువుకొని ఉన్న వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని మంచిగా చదువుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు న్యాయ స్థానాలలో పేదల కోసం అందించే ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు ప్రతి మానవుడు పుట్టిన దగ్గర నుండి మరణించే వరకు చట్ట పరిధిలో జీవిస్తున్నందున విద్యార్థులందరూ చట్టాల గురించి తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరువూరు భార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల వెంకటరెడ్డి ఉచిత న్యాయ సహాయ న్యాయవాది మేకల నాగేంద్ర ప్రసాద్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ సీనియర్ న్యాయవాదులు సంకురాత్రి జనార్ధన రావు ,రాజవరపు శ్రీనివాసరావు ,కొత్తపల్లి ఆనంద్ స్వరూప్, మొగపర్తి సత్యం ,షేక్ సంభాని ,చిలకా హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# కంకిపాడు తాహసిల్దార్ కు ఉత్తమ రెవెన్యూ అవార్డు





**కంకిపాడు,జూన్ 20 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు తాహసిల్దార్ కార్యాలయం నందు శుక్రవారం రెవెన్యూ దినోత్సవం సందర్భంగా తాహసిల్దార్ భావన్నారాయణకు అభినందన సభ నిర్వహించారు. ప్రభుత్వం వారు ఇచ్చిన ఆదేశాల మేరకు జులై 20 రెవెన్యూ దినోత్సవం నిర్వహించారు. దీనిలో భాగంగా మచిలీపట్నంలో నిర్వహించిన రెవెన్యూ దినోత్సవ సదస్సులో కృష్ణాజిల్లాలో కంకిపాడు మండలంలో విధులు నిర్వహిస్తున్న వి.భావన్నారాయణకు ఉత్తమ తాహసిల్దారుగా కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ చేతులు మేదగా ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల వీఆర్వోలు,వీఆర్ఏలు తాహసిల్దార్ కు అభినందన సభ రెవెన్యూ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎంపీపీ దేవినేని రాజా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ తాహసిల్దార్ భవన్నారాయణను శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాహసిల్దారుగా భవన్నారాయణ మండలంలో బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు మండలంలో ఆయన చేసిన సేవలను గుర్తించి ఉత్తమ అవార్డు ఇవ్వడం మన మండలానికి గర్వకారణం అన్నారు. శతాబ్దాల నుంచి రెవెన్యూ సిబ్బంది ప్రజలకు ఎనలేని సేవలు చేస్తున్నారని కొనియాడారు. తాహసిల్దార్ భావన్నారాయణ మాట్లాడుతూ నాకు ఉత్తమ అవార్డు రావడానికి విధి నిర్వహణలో నాకు అండగా నిలబడి సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డు వలన నాకు మరింత బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు.

# హసీమ్ బేగ్ ఆధ్వర్యంలో కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు



**మచిలీపట్నం,జూన్ 20 (వార్తాప్రభ) :** గజ మాలలతో మంత్రి రవీంద్రను సత్కరించి అభిమానాన్ని చాటుకున్న రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు హసీమ్ బేగ్ అభిమాన నాయకుడు, ప్రజా సేవకుడికి వెల్లువెత్తిన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మచిలీపట్నంలో అర్ధరాత్రి సమయంలో కొల్లు రవీంద్ర నివాసం వెళ్లి మంత్రి కొల్లు రవీంద్ర తో కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. బాణా సంచా కాల్పులతో హోరెత్తించిన తెలుగు తమ్ముళ అభిమానులతో కలిసి భారీ కేక్ ను కట్ చేశారు. పుష్ప గుచ్చాలు, శాలువలతో సత్కరించి పలువురు నాయకులు మంత్రి కొల్లు రవీంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన అభిమానులు, పార్టీ నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి కొల్లు రవీంద్ర

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



**పోడూరు,జూన్ 20 (వార్తాప్రభ) :** ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులు మంచి చదువులు చదవాలని సర్పంచ్ వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పాఠశాలలకు సరఫరా చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర సామగ్రిని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతలగరువులో శుక్రవారం గ్రామ సర్పంచ్ వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత స్థాయికి ఎదిగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్, యం.పి.టీ.సి విప్పర్తి శారద, ఉప సర్పంచ్ కే.యల్. దాసు, మాజీ యం.పి.టీ.సి శీలం వాసు, రిటైర్డ్ టీచర్ జి. చిన రామారావు, పి.యస్.హెచ్.యం కే.వి.వి.సత్యనారాయణ, టీచర్ వి.నాగేశ్వర రావు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అతిసార వ్యాధి పై అవగాహన సదస్సులు..




**కృత్తివెన్ను,జూన్ 20 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు పల్లె పాలెం లక్ష్మీ పురం అలాగే పల్లె పాలెం అంగన్వాడీ కేంద్రాల్లో అతిసార సికిల్ సెల్ ఎనీమియా వ్యాధుల పై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. కృతివెన్ను వైద్యాధికారి సాయి సందీప్ , డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.ప్రభావతి విద్యార్థులకు ఈ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో పాఠ శాల ప్రధాన ఉపాధ్యాయులు టి వి ప్రసాదు, కొప్పినీడి సూర్య ప్రకాష్,రంగప్రసాద్,సత్యవతి, లక్ష్మీపురం సర్పంచ్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన ఏ,డిని ను మర్యాద పూర్వకంగా కలిసిన జర్నలిస్ యూనియన్ నాయకులు



**పుట్టపర్తి,జూన్ 20 (వార్తాప్రభ) :** శ్రీ సత్య సాయి జిల్లా నూతన ఏడిగా పదవి బాధ్యతలు చేపట్టిన పి వేణుగోపాల్ రెడ్డి, డివిజినల్ పి ఆర్ ఓ మస్తాన్ ఏవీఎస్ బి ఓబుల్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిసి వారికి దుశ్శాలతో మెమేంటోల తో సత్కరించారు ఏపీ స్మాల్ అండ్ మీడియా డైలి న్యూస్ పేపర్స్ అసోసియేషన్ నాయకులు,జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ నాయకులు (జాప్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి, పుట్టపర్తి సమాచారం ఎడిటర్ గోగుల చక్రపాణి , పత్రికా విలేకరులు అమ్మినేని రాజేంద్రప్రసాద్ ,జి వెంకటేష్,శ్రీ సత్య సాయి జిల్లా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ( జాప్) యూనియన్ జిల్లా అధ్యక్షులు సద్దల ఆది నారాయణ,జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ( జాప్) ధర్మవరం డివిజన్ అధ్యక్షులు దాసరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# సత్యన్నారాయణ స్వామి వారి సామూహిక వ్రతాలు



**హనుమాన్ జంక్షన్,జూన్ 20 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో శుక్రవారం ఉదయం సామూహిక రమా సహిత సత్యన్నారాయణ స్వామి వారి వ్రతాలు వైభవంగా నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు అరుణ దంపతులు గత కొన్ని సంవత్సరాలుగా భక్తులకు ఉచితంగా పూజా సామాగ్రి అందించి ఈ పూజా కార్యక్రమాలు నిర్వహింప చేస్తున్నారు. అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం లో నిర్వహించే విధంగా వ్రతాలను దేవాలయ అర్చకులు చక్రావధానుల సీతారామా చార్యులు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188